రైళ్లలో ఛార్జింగ్ బంద్

7

వార్తసంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు...

Published From : Rangareddy VOLUME : 01 Issue : 311 Thursday 29-10-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal–Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet

ఒడిశావైపు అర్నబ్

7

02

టాటా గ్రూప్‌ను నాశనం చేస్తున్నారు!

- మోదీ, అమిత్ షాలపై రాహుల్‌గాంధీ ఫైర్..!
- భారత వ్యాపార రంగం వారి ఆటవస్తువు కాదంటూ ధ్వజం
- భయంతో నోరు మెదపని పారిశ్రామికవేత్తలంటూ విమర్శ
- టాటా సన్స్ ఛైర్మన్ పునర్నియామకంపై ముదిరిన వివాదం
- బోర్డు తీర్మానాన్ని సవాల్ చేసిన నోయెల్ టాటా
- రాహుల్‌కు ఆర్థికశాస్త్రంపై అవగాహన లేదన్న బీజేపీ నేత

కన్నీటి పర్యంతమైన ముఖేశ్ అంబానీ!

- ముగ్గురు పిల్లలను చూసి భావోద్వేగానికి గురైన పారిశ్రామిక దిగ్గజం
- జియో మార్కెట్ లిస్టింగ్ కార్యక్రమంలో ఉద్వేగభరిత క్షణాలు
- ధీరూభాయ్ అంబానీకి నివాళులర్పించిన ఆకాశ్, ఇషా, అనంత్
- పిల్లల ప్రసంగాల సమయంలో కన్నీళ్లు తుడుచుకున్న ముఖేశ్

02

పైలట్ స్మిత్ మచ్చర్‌కు అరుదైన గౌరవం..

- 'ఫస్ట్ క్లాస్ ఆర్డర్ ఆఫ్ జాయెద్ II'తో సత్కారం
- విమానంలో కోపైలట్ దాడిని ధైర్యంగా ఎదుర్కొన్న కెప్టెన్
- తీవ్ర రక్తస్రావమైనా చెక్కుచెదరని ధైర్యం
- 170 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కాపాడిన పైలట్
- విమాన సిబ్బందికీ యూఏఈ ప్రభుత్వం ప్రత్యేక సత్కారం
- దుబాయ్ యువరాజు చేతుల మీదుగా పురస్కారం అందజేత

02

02

బ్యాలెట్‌తో ఎన్నికలు.. కాంగ్రెస్‌కు సున్నా!

- నాలుగు రాష్ట్రాల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఘోర పరాభవం
- 28 స్థానాలకు ఎన్నికలు.. 12 చోట్ల పోటీ చేసి ఒక్కటీ గెలవని హస్తం
- గతంలో గెలిచిన నాలుగు స్థానాలనూ కోల్పోయిన కాంగ్రెస్
- అధికారంలో ఉన్న కర్ణాటకలోనూ దక్కని విజయం
- ఈవీఎంలపై ఆరోపణలకు ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు
- బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగినా గెలవలేదంటూ ఎద్దేవా
- ఎక్స్‌లో 'మోనోకిల్' ఎమోజీతో మోదీ వ్యంగ్య పోస్టు

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు..

- కీలక శాఖలకు కొత్త అధికారులను నియమించిన ప్రభుత్వం
- పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు నవీన్ మిట్టల్‌కు
- జీహెచ్ఎంసీతోపాటు మూడు కార్పొరేషన్ల బాధ్యతలు సర్ఫరాజ్ అహ్మద్‌కు
- పర్యావరణ, అటవీ శాఖకు జయేష్ రంజన్
- ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్
- వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శిగా ముషారఫ్ అలీ ఫారూఖీ
- పలువురు సీనియర్ అధికారులకు కొత్త పోస్టింగులు కేటాయిస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్,

: తెలంగాణ రాష్ట్ర పరిపాలనలో ప్రభుత్వం కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. వివిధ శాఖల్లో పనిచేస్తున్న పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులను భారీగా బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా కీలక శాఖలకు కొత్త అధికారులను నియమించడంతోపాటు మరికొందరికి అదనపు బాధ్యతలు అప్పగించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, ఇంధనం, పర్యావరణం, రెవెన్యూ తదితర శాఖల్లో మార్పులు చేపట్టింది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు సైబరాబాద్, మల్కాజిగిరి

-మిగతా 2 లో

హైదరాబాద్‌లో నీటి కష్టాలు రానివ్వొద్దు!

తాగునీటి సరఫరాపై నిరంతర నిఘా ఉండాలి

- రాజధానిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి
- ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి
- మురుగునీటి శుద్ధి కేంద్రాలు వంద శాతం సామర్థ్యంతో పనిచేయాలి
- భవన నిర్మాణాలు, పార్కులు, రోడ్ల శుభ్రతకు శుద్ధి చేసిన నీరే వినియోగించాలి
- సచివాలయం, మెట్రో రైలు, ప్రభుత్వ కార్యాలయాలకు శుద్ధి జలాల సరఫరా
- అన్ని శుద్ధి కేంద్రాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించాలి
- ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్, ట్యాంకర్ల పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు
- నవంబర్ 1 నుంచి కొత్త ఆదేశాలు అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్, తెలంగాణ బ్యూరో ప్రతినిధి:

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి కొరత తలెత్తకుండా పటిష్ఠమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి లభ్యతపై సవాళ్లు ఎదురయ్యే అవకాశమున్న నేపథ్యంలో ప్రతి నీటిబొట్టును సమర్థంగా వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. నగరానికి తాగునీటిని అందించే రిజర్వాయర్లలో నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని, సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్ జలమండలి ప్రాంగణంలో బుధవారం తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి కేంద్రాల పనితీరు, శుద్ధి చేసిన నీటి వినియోగంపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. నగర ప్రధాన ప్రాంతాల్లోని మురుగునీటి శుద్ధి కేంద్రాలు వంద శాతం సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని, నీటి శుద్ధిలో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. సచివాలయం,

-మిగతా 2 లో

ఏపీలో తుఫాను విలయం

గోదావరి జిల్లాలు అతలాకుతలం!

- యానాం సమీపంలో తీరం దాటిన పెనుతుఫాను
- గంటకు 150 కిలోమీటర్ల వేగంతో విరుచుకుపడిన పెనుగాలులు
- ఉప్పాడలో సముద్రం ఉగ్రరూపం.. కోనసీమలో అలల బీభత్సం
- కూలిన భారీ వృక్షాలు.. ధ్వంసమైన రహదారులు, ఇళ్లు
- కోనసీమలో 8 వేలకుపైగా విద్యుత్ స్తంభాలు నేలమట్టం
- 50 సబ్‌స్టేషన్ల పరిధిలో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా
- 13 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులు
- పంటలు, మత్స్యకారుల బోట్లు, వలలకు తీవ్ర నష్టం
- పునరుద్ధరణ పనుల్లో రెండు వేల మందికిపైగా సిబ్బంది

02

ప్రకృతి ప్రకోపానికి గోదావరి జిల్లాలు విలవిల్లాడాయి. ఆకాశం చిల్లులు పడిందా అన్నట్లు కుండపోత వర్షాలు.. భూమిని పెకలించేలా గంటకు 150 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు.. ఊళ్లపైకి దూసుకొచ్చిన సముద్రపు అలలు.. కళ్లముందే కుప్పకూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు.. నేలకొరిగిన పంటలు.. చీకట్లో మగ్గిన పల్లెలు.. ఎటుచూసినా విధ్వంస దృశ్యాలే! యానాం సమీపంలో తీరం దాటిన 'ఆర్ట్' తుఫాను కాకినాడ, కోనసీమ జిల్లాలను అతలాకుతలం చేసింది. వేలాది కుటుంబాలను నిరాశ్రయులను చేస్తూ, జనజీవనాన్ని స్తంభింపజేసింది. ఉప్పెడ తీరంలో సముద్రం ఉగ్రరూపం దాల్చగా, కోనసీమలో విద్యుత్ వ్యవస్థ కుప్పకూలింది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వేలాది మంది పునరావాస కేంద్రాలకు చేరుకున్నారు. తుఫాను తీరం దాటినా.. అది మిగిల్చిన విధ్వంసం నుంచి కోలుకునేందుకు గోదావరి జిల్లాలు పోరాడుతున్నాయి.

ఎంతమందికైనా శిక్షణ ఇస్తాం..

- యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడమే లక్ష్యం
- 'పీఎస్ఆర్ యువ నేస్తం' పేరుతో ఉచిత ఆన్‌లైన్ శిక్షణ
- ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- త్వరలో మరో 15వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని వెల్లడి

తెలంగాణ బ్యూరో:

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీయువకులకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'పీఎస్ఆర్ యువ నేస్తం' పేరుతో పోటీ పరీక్షలపై ఆన్‌లైన్‌లో ఎన్ని లక్షల మందికైనా ఉచిత శిక్షణ అందించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రతి స్వచ్ఛ ఆర్సీఈ ఎగ్జామ్స్ సంస్థ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు బుధవారం నుంచి ఏడాది పాటు ఉచిత శిక్షణ ఉంటుందని, అవసరమైతే శిక్షణ కాలాన్ని పొడిగిస్తామని తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ రాకమహోం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, లక్ష?ష్‌రెడ్డితో కలిసి పొంగులేటి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..

-మిగతా 2 లో

నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి!

- మూడు రోజులపాటు హస్తినలోనే మకాం
- కరువు సాయంపై కేంద్ర మంత్రులతో చర్చించే అవకాశం
- ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ కోరే యోచన
- మెట్రో విస్తరణ, విభజన సమస్యలు, పెండింగ్ నిధులపై దృష్టి
- గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్‌లో పాల్గొననున్న సీఎం
- దేశవిదేశాల పారిశ్రామికవేత్తలకు తెలంగాణలో పెట్టుబడులపై ఆహ్వానం
- నవంబర్ 1న కాంగ్రెస్ నిరసన ర్యాలీలో పాల్గొనే అవకాశం

హైదరాబాద్,

తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, కరువు సాయం, పెండింగ్ ప్రాజెక్టుల అనుమతులు, భారీ పెట్టుబడుల సాధనే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి గురువారం ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నట్లు సమాచారం. అక్టోబర్ 29 నుంచి మూడు రోజులపాటు దేశ రాజధానిలో మకాం వేసి పలు కీలక సమావేశాల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, తాగునీటి అవసరాలు, సాగునీటి సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించేందుకు సిద్ధమైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. కరువు పరిస్థితులను అంచనా వేసేందుకు తక్షణమే కేంద్ర బృందాలను

-మిగతా 2 లో

వార్తసంధ్య
www.vaarthasandhya.com

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు..

మొదటి తరువాయి

కార్పొరేషన్ల బాధ్యతలను సర్ఫరాజ్ అహ్మద్‌కు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్‌ను పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్‌కు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల బాధ్యతలను నవీన్ మిట్టల్‌కు కేటాయించారు. రెవెన్యూ శాఖ పరిధిలోని దేవాదాయ శాఖకు శైలజ రామయ్యర్‌ను నియమించగా, క్రీడలు, వారసత్వ శాఖ బాధ్యతలను ఎ.వాణి ప్రసాద్‌కు అప్పగించారు. గిరిజన సంక్షేమ శాఖ అదనపు బాధ్యతలను రాహుల్ బొజ్జాకు కేటాయించారు. రవాణా శాఖ కార్యదర్శిగా కె.ఇలంబర్తి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శిగా ముషారఫ్ అలీ ఫారూఖీ నియమితులయ్యారు. మరోవైపు హైదరాబాద్ నగర పరిపాలనకు సంబంధించిన కీలక బాధ్యతలను సర్ఫరాజ్ అహ్మద్‌కు అప్పగించారు. జీహెచ్ఎంసీతోపాటు సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల అదనపు బాధ్యతలను ఆయన నిర్వహించనున్నారు. మహిళలు, శిశువులు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ బాధ్యతలను శ్రుతి ఓఝాకు కేటాయించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా డాక్టర్ సంగీత సత్యనారాయణను నియమించారు. విద్యుత్ రంగానికి సంబంధించిన టీజీఎస్‌పీడీసీఎల్, టీజీరెడ్కో బాధ్యతలను జితేష్ వి.పాటిల్‌కు అప్పగించారు. కీలక శాఖల్లో సమన్వయాన్ని పెంచడంతోపాటు ప్రభుత్వ కార్యక్రమాల అమలును మరింత సమర్థంగా ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ బదిలీలు చేపట్టినట్లు తెలుస్తోంది. కొత్తగా నియమితులైన అధికారులు తమకు కేటాయించిన శాఖల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

హైదరాబాద్‌లో నీటి కష్టాలు
రానివ్వొద్దు!

మొదటి తరువాయి

ముఖ్యమంత్రి కార్యాలయం, మెట్రో రైలు ప్రాంగణాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో పచ్చదనం నిర్వహణతోపాటు ఉద్యానవనాలు, రహదారుల శుభ్రతకు శుద్ధి చేసిన నీటినే వినియోగించాలని తెలిపారు. భవన నిర్మాణాల్లో శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని తప్పనిసరి చేసే నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రైవేటు శుద్ధి కేంద్రాలను ప్రోత్సహించడంతోపాటు డేటా సెంటర్లకు కూడా శుద్ధి జలాలను అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి శుద్ధి కేంద్రం వద్ద ప్రత్యేక అధికారిని నియమించి, అన్ని కేంద్రాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించాలని సూచించారు. వీటి పనితీరును హైడ్రా నిరంతరం పర్యవేక్షించాలని, శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ట్యాంకర్ల కదలికలను గుర్తించే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలకు సులభంగా సేవలు అందించేందుకు ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. శుద్ధి కేంద్రాల నిర్వహణలో సౌర విద్యుత్ వినియోగ అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం 26 శుద్ధి కేంద్రాల నుంచి గ్రీన్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని, నీటిని ఉచితంగా అందిస్తూ నామమాత్రపు రుసుము వసూలు చేస్తున్నామని జలమండలి అధికారులు సీఎంకు వివరించారు. శుద్ధి చేసిన నీటి వినియోగానికి సంబంధించిన కొత్త ఆదేశాలను నవంబర్ 1 నుంచి అమల్లోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

కన్నీటి పర్యంతమైన ముఖేశ్ అంబానీ!

- ముగ్గురు పిల్లలను చూసి భావోద్వేగానికి గురైన పారిశ్రామిక దిగ్గజం
- జియో మార్కెట్ లిస్టింగ్ కార్యక్రమంలో ఉద్వేగభరిత క్షణాలు
- ధీరూభాయ్ అంబానీకి నివాళులర్పించిన ఆకాశ్, ఇషా, అనంత్
- పిల్లల ప్రసంగాల సమయంలో కన్నీళ్లు తుడుచుకున్న ముఖేశ్



ముంబై
రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ తన ముగ్గురు పిల్లలను చూసి భావోద్వేగానికి గురైనట్లు వార్తలు వెలువడ్డాయి. జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ స్టాక్ మార్కెట్ లిస్టింగ్ సందర్భంగా నిర్వహించినట్లు చెబుతున్న కార్యక్రమంలో ఆకాశ్ అంబానీ, ఇషా అంబానీ, అనంత్ అంబానీ తమ తాత ధీరూభాయ్ అంబానీకి నివాళులర్పించిన సమయంలో ముఖేశ్ అంబానీ కన్నీళ్లను ఆపుకోలేకపోయినట్లు కథనం పేర్కొంది. కుటుంబ వ్యాపార సామ్రాజ్యాన్ని తదుపరి తరం ముందుకు తీసుకెళ్తోందన్న భావోద్వేగంతో ఆయన పలుమార్లు కన్నీళ్లు తుడుచుకున్నట్లు తెలిపింది. ధీరూభాయ్ అంబానీ ఆశయాలు, కుటుంబం చేసిన త్యాగాలు, భవిష్యత్తు లక్ష్యాల గురించి పిల్లలు మాట్లాడుతున్న సమయంలో ముఖేశ్ అంబానీ తీవ్ర ఉద్వేగానికి లోనైనట్లు పేర్కొంది. ఈ భావోద్వేగ ఘటన అక్టోబర్ 28న ముంబైలో జరిగిన జియో ప్లాట్‌ఫామ్స్ స్టాక్ మార్కెట్ లిస్టింగ్ కార్యక్రమంలో చోటుచేసుకున్నట్లు జాతీయ మీడియా కథనాలు ధ్రువీకరించాయి.

పైలట్ స్మిత్ మచ్చర్‌కు అరుదైన గౌరవం..

-'ఫస్ట్ క్లాస్ ఆర్డర్ ఆఫ్ జాయెద్ II'తో సత్కారం
-విమానంలో కోపైలట్ దాడిని ధైర్యంగా ఎదుర్కొన్న కెప్టెన్
-తీవ్ర రక్తస్రావమైనా చెక్కుచెదరని ధైర్యం
-170 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కాపాడిన పైలట్
-విమాన సిబ్బందికీ యూఏఈ ప్రభుత్వం ప్రత్యేక సత్కారం
-దుబాయ్ యువరాజు చేతుల మీదుగా పురస్కారం అందజేత

న్యూఢిల్లీ,
ఫ్లైదుబాయ్ విమానం పైలట్ స్మిత్ మచ్చర్ కు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సర్కారు నుంచి అరుదైన గౌరవం దక్కింది. విమానం కూల్చివేత ప్రయత్నాన్ని వీరోచితంగా అడ్డుకుని ప్రయాణికుల ప్రాణాలు కాపాడినందుకు యూఏఈ అత్యున్నత పురస్కారం ఇచ్చింది. 'ఫస్ట్ క్లాస్ ఆర్డర్ ఆఫ్ జాయెద్ ××' పురస్కారాన్ని ప్రకటించింది. మచ్చర్‌తోపాటు ప్రమాద సమయంలో విమానంలో ఉన్న ఫ్లైట్ సిబ్బందినీ యూఏఈ సత్కరించింది.యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ తరఫున యూఏఈ ఉప ప్రధాని, దుబాయ్ యువరాజు హమ్దాన్ బిన్ మహమ్మద్ అల్ మక్తూమ్ ఈ అవార్డును మచ్చర్‌కు ఇచ్చారు. కాగా సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి ఇజ్రాయెల్ బయల్దేరిన విమానం కాక్‌పిట్‌లో పైలట్ స్మిత్ మచ్చర్‌పై కోపైలట్ దాడి చేశాడు. ఈ ఘటన ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. తీవ్ర రక్తస్రావమై కంటిచూపు మసకబారినా కెప్టెన్ ధైర్యాన్ని కోల్పోకుండా 170 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కాపాడాడు.

బ్యాలెట్‌తో ఎన్నికలు.. కాంగ్రెస్‌కు సున్నా!

- నాలుగు రాష్ట్రాల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఘోర పరాభవం
- 28 స్థానాలకు ఎన్నికలు.. 12 చోట్ల పోటీ చేసి ఒక్కటీ గెలవని హస్తం
- గతంలో గెలిచిన నాలుగు స్థానాలనూ కోల్పోయిన కాంగ్రెస్
- అధికారంలో ఉన్న కర్ణాటకలోనూ దక్కని విజయం
- ఈవీఎంలపై ఆరోపణలకు ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు
- బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగినా గెలవలేదంటూ ఎద్దేవా
- ఎక్స్‌లో 'మోనోకిల్' ఎమోజీతో మోదీ వ్యంగ్య పోస్టు



న్యూఢిల్లీ,
ఇటీవల నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. ఈ ఫలితాలపై ప్రధాని నరేంద్రమోదీ వ్యంగ్యంగా స్పందించారు. ఎందుకంటే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి బీజేపీ అక్రమంగా ఎన్నికల్లో గెలుస్తోందని కాంగ్రెస్ పార్టీ తరచూ ఆరోపిస్తున్నది. ఈ నేపథ్యంలో బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ ఖాతానే తెరువలేదుగా అని ప్రధాని ఎక్స్‌లో సెటైరికల్ పోస్టు చేశారు. ఈ పోస్టుకు 'మోనోకిల్' ఎమోజీని జతచేశారు.కాగా ఇటీవల ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, కర్ణాటక రాష్ట్రాల్లో మొత్తం 28 ఎమ్మెల్సీ స్థానాలకు ఉపఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ 12 స్థానాల్లో పోటీ చేసింది. కానీ ఒక్క స్థానంలో కూడా గెలువలేదు. గతంలో ఆ పార్టీ గెలిచిన నాలుగు స్థానాలు కూడా చేజారిపోయాయి. కర్ణాటకలో అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్‌కు సీటు దక్కకపోవడం గట్టి ఎదురుదెబ్బగా చెప్పవచ్చు. ఈ ఫలితాలను ప్రస్తావిస్తూ మోదీ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఓటింగ్ యంత్రాల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ తరచూ ఆరోపణలు చేస్తున్నది. బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహించాలని కూడా కోరింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ పత్రాలతోనే జరిగాయని మోదీ గుర్తుచేశారు. అయినా కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదంటూ పరోక్షంగా ఎద్దేవాచేశారు.

టాటా గ్రూప్‌ను నాశనం చేస్తున్నారు!

-మోదీ, అమిత్ షాలపై రాహుల్‌గాంధీ ఫైర్..!
- భారత వ్యాపార రంగం వారి ఆటవస్తువు కాదంటూ ధ్వజం
- భయంతో నోరు మెదపని పారిశ్రామికవేత్తలంటూ విమర్శ
- టాటా సన్స్ ఛైర్మన్ పునర్నియామకంపై ముదిరిన వివాదం
- బోర్డు తీర్మానాన్ని సవాల్ చేసిన నోయెల్ టాటా
- రాహుల్‌కు ఆర్థికశాస్త్రంపై అవగాహన లేదన్న బీజేపీ నేత



న్యూఢిల్లీ,
దేశీయ పారిశ్రామిక దిగ్గజం టాటా గ్రూప్‌ను నేరపూరితంగా నాశనం చేస్తున్నారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించారు. భారతీయ వ్యాపార రంగం మోదీ, అమిత్ షాల ఆటవస్తువు కాదని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతిష్ఠాత్మక పారిశ్రామిక సంస్థను దెబ్బతీస్తున్నా ఇతర వ్యాపారవేత్తలు భయంతో నోరు మెదపడం లేదని ఆరోపించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ, పారిశ్రామిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మోదీ, అమిత్ షాల చర్యల కారణంగా అన్యాయానికి గురవుతున్న వారికి న్యాయం జరిగేలా తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. టాటా గ్రూప్‌లో కొంతకాలంగా కొనసాగుతున్న అంతర్గత వివాదం నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఎన్. చంద్రశేఖరన్ పునర్నియామకాన్ని టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయెల్ టాటా సవాల్ చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. సెప్టెంబర్ 17న జరిగిన బోర్డు తీర్మానం చెల్లదని, పునర్నియామక ప్రక్రియలో నిబంధనలను పాటించలేదని అక్టోబర్ 26న రాసిన లేఖలో నోయెల్ టాటా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలు టాటా గ్రూప్ అంతర్గత వ్యవహారాలపై చర్చకు దారితీశాయి. ఇదే సమయంలో రాహుల్ గాంధీ నేరుగా ప్రధాని మోదీ, అమిత్ షాలపై ఆరోపణలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే టాటా గ్రూప్ అంతర్గత వివాదంలో కేంద్ర ప్రభుత్వ జోక్యానికి సంబంధించిన ఆధారాలను రాహుల్ తన వ్యాఖ్యల్లో వెల్లడించలేదు. మరోవైపు రాహుల్ ఆరోపణలను బీజేపీ నేత సీఆర్ కేశవన్ తప్పుబట్టారు. రాహుల్ గాంధీకి ఆర్థికశాస్త్రంపై కనీస అవగాహన లేదని విమర్శించారు. దీంతో టాటా గ్రూప్ వ్యవహారం కాంగ్రెస్, బీజేపీ మధ్య మరో రాజకీయ వివాదానికి దారితీసింది.

ఏపీలో తుఫాను విలయం..

- యానాం సమీపంలో తీరం దాటిన పెనుతుఫాను
- గంటకు 150 కిలోమీటర్ల వేగంతో విరుచుకుపడిన పెనుగాలులు
- ఉప్పాడలో సముద్రం ఉగ్రరూపం.. కోనసీమలో అలల బీభత్సం
- కూలిన భారీ వృక్షాలు.. ధ్వంసమైన రహదారులు, ఇళ్లు
- కోనసీమలో 8 వేలకుపైగా విద్యుత్ స్తంభాలు నేలమట్టం
- 50 సబ్‌స్టేషన్ల పరిధిలో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా
- 13 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులు
- పంటలు, మత్స్యకారుల బోట్లు, వలలకు తీవ్ర నష్టం
- పునరుద్ధరణ పనుల్లో రెండు వేల మందికిపైగా సిబ్బంది



కాకినాడ,
ఉవ్వెత్తున ఎగసిపడిన సముద్రపు అలలు.. చెట్లను పెకలించి, విద్యుత్ స్తంభాలను నేలకూల్చిన పెనుగాలులు.. కుండపోత వర్షాలతో జలమయమైన రహదారులు.. విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారంలో మునిగిన గ్రామాలు.. నేలవాలిన పంటలు.. నిరాశ్రయులైన కుటుంబాలు.. వెరసి పెనుతుఫాను గోదావరి జిల్లాలను అతలాకుతలం చేసింది. మంగళవారం రాత్రి ప్రారంభమైన ప్రకృతి ప్రకోపం బుధవారం తెల్లవారుజామున మరింత ఉగ్రరూపం దాల్చింది. అందిన వివరాల ప్రకారం యానాం సమీపంలో తుఫాను తీరం దాటే సమయంలో గంటకు 125 నుంచి 135 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచగా, గరిష్ఠంగా 150 కిలోమీటర్ల వేగాన్ని తాకాయి. తుఫాను ప్రభావంతో కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో జనజీవనం స్తంభించింది. ఉప్పాడ తీరంలో సముద్రపు అలలు రహదారులపైకి దూసుకురావడంతో కాకినాడ బీచ్ రహదారి తీవ్రంగా దెబ్బతింది. పలుచోట్ల భారీ వృక్షాలు నేలకొరగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇళ్ల పైకప్పులు ఎగిరిపోగా, గుడిసెలు, పెంకుటిళ్లు ధ్వంసమయ్యాయి. చేతికొచ్చిన పంటలు నేలవాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మత్స్యకారుల బోట్లు, వలలు దెబ్బతిన్నాయి. కోనసీమ జిల్లాలో 8 వేలకుపైగా విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, 50 సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్. మహేశ్‌కుమార్ వెల్లడించారు. విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు రెండు వేల మందికిపైగా సిబ్బందిని రంగంలోకి దించగా, 10 వేల కొత్త స్తంభాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. కాకినాడ రూరల్‌లో సుమారు 300 విద్యుత్ స్తంభాలు, 60 ట్రాన్స్‌ఫార్మర్ స్తంభాలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. కాట్రేనికోన మండలంలో 252 విద్యుత్ స్తంభాలు, తొమ్మిది ట్రాన్స్‌ఫార్మర్లు నేలకూలినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు కోనసీమ జిల్లాలోని తీర, లోతట్టు ప్రాంతాల నుంచి 13 వేల మందిని సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించారు. బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో జనరేటర్ల సాయంతో తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టారు. రహదారులపై పడిన చెట్ల తొలగింపు, విద్యుత్ తీగల మరమ్మతులు, తాగునీటి సరఫరా పునరుద్ధరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, మత్స్య శాఖల అధికారులు పంటలు, బోట్లు, వలలకు జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నారు. పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, రహదారులు, విద్యుత్ శాఖల సిబ్బంది సమన్వయంతో సహాయక చర్యలను వేగవంతం చేశారు.

నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి!

మొదటి తరువాయి

తెలంగాణకు పంపించాలని కోరనున్నట్లు సమాచారం. వీలైతే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ తీసుకుని రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు అనుమతులు, మెట్రో స్వాధీనానికి అవసరమైన రుణ సహాయం, రాష్ట్ర విభజన సమస్యలు, ఆంధ్రప్రదేశ్‌తో నెలకొన్న జలవివాదాలు, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న బకాయిలపై సంబంధిత మంత్రులతో చర్చించే అవకాశముంది. ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. దేశవిదేశాలకు చెందిన రాయబారులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించనున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రూపొందించిన ప్రణాళికలను వెల్లడించనున్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అనుకూల వాతావరణం, మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారులకు అందించే ప్రోత్సాహకాలు, సత్వర అనుమతులు, భూముల కేటాయింపు వంటి అంశాలను వివరించి పారిశ్రామిక సంస్థలను ఆకర్షించనున్నారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ సంస్థలను ఆహ్వానించనున్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను వేగవంతం చేసింది. ఇప్పటికే 550కిపైగా దేశీయ, అంతర్జాతీయ ప్రముఖ సంస్థలకు ఆహ్వానాలు పంపినట్లు సమాచారం. ప్రధాన సదస్సుకు 1,500కుపైగా కంపెనీలు, సంస్థల ప్రతినిధులను ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లో పెట్టుబడుల ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించిన ప్రభుత్వం ఢిల్లీ వేదికగా మరింత విస్తృత ప్రచారం చేపట్టనుంది. రక్షణ, ఏరోస్పేస్, సాంకేతిక రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. రక్షా ఎక్స్‌పోలో పాల్గొనేందుకు వందకుపైగా సంస్థలను ఆహ్వానించనున్నారు. ప్రధాన సమ్మిట్ వేదికను 25 రంగాలుగా విభజించి చర్చలు, సదస్సులు, పెట్టుబడి ఒప్పందాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. విదేశీ ప్రతినిధులకు రవాణా, వసతి సౌకర్యాలు కల్పించడంతోపాటు సమన్వయ బాధ్యతలను సీనియర్ అధికారులకు అప్పగించనున్నారు. ఇదిలా ఉండగా, ఢిల్లీ పర్యటన సందర్భంగా నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న భారీ నిరసన ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే అవకాశమున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఓటర్ల జాబితాల సవరణ, ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా డిమాండ్లతో కాంగ్రెస్ చేపట్టనున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి రేవంత్‌రెడ్డి ర్యాలీలో పాల్గొనే అవకాశముంది. అయితే కేంద్ర మంత్రులతో సమావేశాలు, ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్, నిరసన ర్యాలీలో పాల్గొనే అంశాలపై అధికారిక షెడ్యూల్ వెలువడాల్సి ఉంది. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన కీలక అంశాలతోపాటు భారీ పెట్టుబడుల సాధన లక్ష్యంగా సాగనున్న ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

ఎంతమందికైనా శిక్షణ ఇస్తాం..

మొదటి తరువాయి

యువతకు నాణ్యమైన శిక్షణ అందించి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన అవకాశాలను కల్పించాలనేదే ఈ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. ఆర్సీఈ ఎగ్జామ్స్ సంస్థతో కరీం, కృష్ణారెడ్డి, వేముల సైదులు వంటి అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఫ్యాకల్టీ శిక్షణ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉండటం అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో గత రెండేళ్లలో 72 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలో సుమారు మరో 15 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని మంత్రి వెల్లడించారు.

గత అనుభవమే స్ఫూర్తి..

2013లో రాజకీయాల్లో ప్రవేశించి, 2014లో ఎంపీగా ఎన్నికైన అనంతరలం 2016లో ఖమ్మం ప్రాంతంలో నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మంత్రి గుర్తుచేశారు. అప్పటికి సుమారు 2,300 మంది నిరుద్యోగులకు ఆఫ్‌లైన్‌లో శిక్షణ అందించడంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించినట్లు చెప్పారు. శిక్షణ పొందిన వారిలో 462 మంది వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సాధించారని వెల్లడించారు. వారంతా తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేసిన సందర్భాలు తనను ఎంతగానో కదిలించాయని, వారి ఆనందాన్ని చూసి తన కళ్లలో నీళ్లు తిరిగాయని మంత్రి భావోద్వేగంతో తెలిపారు. ఆ అనుభవమే మరింతమంది నిరుద్యోగ యువతకు శిక్షణ అందించాలనే సంకల్పానికి ప్రేరణగా నిలిచారన్నారు. గతంలో ఒక ప్రాంతానికి పరిమితమైన శిక్షణను ఇప్పుడు ఆన్‌లైన్ విధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఆన్‌లైన్ శిక్షణ విధానం వల్ల అభ్యర్థులు తమ ఇళ్ల వద్ద నుంచే శిక్షణ పొందవచ్చునని మంత్రి తెలిపారు. శిక్షణతో పాటు అవసరమైన పుస్తకాలు, ఇతర సామాగ్రిని ఉచితంగా అందిస్తామని స్పష్టం చేశారు. ప్రకటన విడుదల చేసిన పది రోజుల్లోనే లక్ష మందికి పైగా అభ్యర్థులు పేరు నమోదు చేసుకోవడం ఈ కార్యక్రమంపై యువత చూపుతున్న ఆసక్తికి నిదర్శనమన్నారు. కార్యక్రమానికి ఎలాంటి కటాఫ్ తేదీ విధించలేదని, లక్ష మందితోనే పరిమితం కాకుండా ఎంతమంది అభ్యర్థులు ముందుకొచ్చినా శిక్షణ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

దీపావళిలోగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు..

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సందర్భంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం చర్చకు వచ్చిందని మంత్రి తెలిపారు. రానున్న దీపావళి లోగా సమస్య పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి సమ్మతించారని వెల్లడించారు. దీర్ఘకాలంగా ఉన్న జర్నలిస్టుల సమస్య త్వరలోనే తీరుతుందని మంత్రి పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల అంశం పట్ల మంత్రి స్పందించడంపై పలువురు పత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు.

అక్కడ అడ్డుకుని.. ఇక్కడ పాదయాత్రలా?

ప్రజాస్వామ్యం, నిరసన తెలిపే హక్కుల గురించి మాట్లాడుతున్న బీఆర్ఎస్.. వారి పాలనలో అనుసరించిన విధానాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

అపోహల తొలగింపునకు.. అవగాహనే మార్గం

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)అక్టోబర్ 28.
సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్స్ పో 30 అక్టోబర్ సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు 31 అక్టోబర్ నంబరు 1 వరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు సెక్రెటరీ ఇస్లామీ హి హిశీద్ కార్యదర్శి షరీఫ్ తాజుద్దీన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం ఇస్లాం లేదా ముస్లింల గురించి మాత్రమే ఉన్న ప్రదర్శన కాదని నిర్వాహకులు స్పష్టం చేస్తున్నారు సమాజమంతా ఒక పెద్ద ప్రశ్నపై ఆలోచించేందుకు ఇది ఆహ్వానం అపోహలు అపార్ధాలు సమాచారం అనుమానం ద్వేషణ మాది ద్వేషం ప్రజలను విభజించడం ప్రారంభిస్తే సమాజంపై దాని ప్రభావం ఏమిటి అనే సమయాన్ని ఊహ ఊహలకు బదులుగా వాస్తవాలు దుమారానికి బదులుగా సంభాషణ పక్షపాతాన్ని బదులుగా అవగాహన పెంపొందించడం అంటే ఎలా సాధ్యం ఈ ఎక్స్పో ముందు ఉంచుతామని ఆయన చెప్పారు నిర్వహించే సెమినార్లో విద్యావేత్తలు జర్నలిస్టులు చరిత్రకారులు మత నాయకులు మేధావులు సామాజిక ప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంటుందని యువత విద్యార్థులు విద్యావేత్తలు మేధావులు మీడియా కమ్యూనికేషన్ రంగాల చెందినవారు మాత సామాజిక కమ్యూనిటీ నాయకులు పౌర సమాజ సంస్థలు కుటుంబాలు సాధారణ ప్రజలను విస్తృతంగా భాగస్వామ్యం చేయడం మా లక్ష్యం అని ఆయన చెప్పారు కన్వీనర్ తారీకు మునీర్ మాట్లాడుతూ ఈ చక్కటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇందులో ఎలాంటి రుసుము లేదని ఆయన చెప్పారు

అర్హులైన పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పిలుపు

ఎల్బీనగర్, (వార్త సంధ్య)అక్టోబర్ 28.
హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని అర్హులైన పట్టభద్రులంతా సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని రంగనాయకుల గుట్ట వద్ద నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ముందుగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులైన వారందరూ నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, గుడాల మల్లేష్, భాస్కర్ సాగర్, ప్రదీప్, స్కైలాబ్, రాకేష్, వెంకటేష్, రవి, రాజు, మధు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు, (వార్త సంధ్య)అక్టోబర్ 28.
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రివర్యులకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో సత్కరించి వారికి ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు.

అన్నప్రసాద వితరణ పథకానికి రూ. లక్ష విరాళం

శ్రీశైలం (వార్త సంధ్య)అక్టోబర్ 28.
: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ పథకానికి గుంటూరుకు చెందిన శ్రీ పి. నాగేశ్వరరావు బుధవారం (28.10.2026) రూ.1,00,000 విరాళంగా అందజేశారు. ఈ విరాళ మొత్తాన్ని దేవస్థాన పర్యవేక్షకురాలు హిమబిందుకు అందజేశారు. విరాళం అందించిన దాతకు దేవస్థానం తరపున రశీదు, ప్రసాదాలను అందజేశారు.

బీసీలకు రాజ్యాధికారం మున్నూరు కాపుల హక్కుల పోరాటం.

మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమరావు

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) అక్టోబర్ 28.
సామాజికంగా, ఆర్థికంగా, విద్యపరంగా బీసీలను పాలక వర్గాలు అణచి వేస్తున్నాయని మున్నురుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమరావు ఆవేదన వ్యక్తంచేశారు.ఖమ్మంలోని మున్నురుకాపు హాస్టల్ ప్రాంగణం లో బుధవారం జరిగిన జిల్లా కార్యవర్గ,అనుబంధ సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ...రాష్ట్రంలో బీసీల ఎడల ప్రభుత్వం అణచి వేసే ధోరణిని అవలంభిస్తోందని విమర్శించారు. ఎన్నికలు వచ్చినప్పుడు బీసీల జపం చేస్తారని,అధికారాన్ని పంచుకునే క్రమంలో తమకు ప్రాతినిధ్యం ఎక్కడ కనిపించడం లేదని అసహనం వ్యక్తం చేశారు.
రాష్ట్రంలో 60 శాతం ఉన్న బిసిలలో 22 శాతం మున్నురుకాపు లు ఉన్నారని తక్కువ శాతంగా ఉన్నారని చూపించే కుట్ర జరగడంపై ధ్వజమెత్తారు.బీసీలను ఓటు బ్యాంకుగా చూసే రాజకీయాలకు ఇకనైనా పాలక వర్గాలు ముగింపు పలకాలని హితవుపలికారు.రాష్ట్ర మంత్రి వర్గంలో ఒక్కరికైనా మున్నురుకాపు లకు అవకాశం కల్పించక పోవడం తమను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్లు మావి,కష్టాలు మావి...ప్రజాస్వామ్యం లో మా పాత్ర చైతన్యవంతమైనది.నిర్ణయాధికారంలో మాత్రం జనాభా ప్రతిపాధికన వాటా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.
మున్నురుకాపు లు ఐక్యతతో ఉండి,బీసీల హక్కుల సాధన కోసం ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారం అంటే పదవులు మాత్రమే కాదని,ప్రభుత్వ విధానాల్లో మన గొంతుకను వినిపించడం.బీసీలకు న్యాయం జరిగేలా వ్యవస్థలో ప్రాతినిధ్యం సాధించడమేనని పేర్కొన్నారు.
కార్యవర్గ నిర్ణయాలు...
రానున్న ఎన్నికల్లో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని బీసీలకు కేటాయించాలి.అందుకు గాను మెజార్టీ డివిజన్లను బిసిలకు కేటాయించాలి.
జిల్లా,మండల,గ్రామీణ స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలి.
యువత,మహిళలు,విద్యార్థులను సంఘా కార్యకలాపాల్లో పాల్గొనేలా చూడాలి.
బీసీ సంఘాల్లో సమన్వయం పెంచి,హక్కుల సాధన కోసం ఉద్యమించాలి.
ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా కృషి చేయాలి.
భవిష్యత్తులో బీసీ సంఘాలన్నింటితో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి...బీసీల సమస్యలపై పోరాడాలని తీర్మానించారు.
నవంబర్ 15న ఖమ్మంలోని చెరుకూరి మామిడి తోటలో జరగబోయే మున్నురుకాపు జిల్లా వన మహా సమారాధనను విజయవంతం చేయాలని తీర్మానంలో పేర్కొన్నారు.
జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తా సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,రాష్ట్ర కార్యదర్శి ఆవుల రామారావు,కోశాధికారి కంచి సత్యనారాయణ,
జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం,ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేందర్,మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పగడాల మంజుల,గౌరవ సలహాదారు పార నాగేశ్వరరావు, పొదిలా రవి కుమార్,పసుపులేటి నాసరయ్య,జిల్లా కోశాధికారి మదూరి పూర్ణచందర్ రావు,జిల్లా యూత్ అధ్యక్షులు తోట రమేష్,పట్టణ అధ్యక్షులు పార ఉదయ్ కుమార్,పట్టణ
కార్యదర్శి తోట వీరభద్రం,గౌరవ అధ్యక్షులు సాయికృష్ణ, మున్నారుకాపు సంఘం నాయకులు రమాదేవి,వెంకటేశ్వరరావు, ఆళ్ల కృష్ణ,మేకల నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

- ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

- వాటర్ లైన్‌మెన్‌లతో సమీక్ష నిర్వహించిన ఇస్నాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మోటే సుమలత శ్రీకాంత్

పటాన్చెరు, (వార్త సంధ్య)అక్టోబర్ 28.
ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రముఖ్ నగర్ కాలనీలో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా బుధవారం ప్రముఖ్ నగర్ కాలనీలోని వాటర్ సంపు వద్ద ఇస్నాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మోటే సుమలత శ్రీకాంత్ వాటర్ లైన్‌మెన్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, తాగునీటి సరఫరా వ్యవస్థపై సమీక్షించారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రస్తుతం అమలవుతున్న నీటి సరఫరా విధానం, పైప్‌లైన్ల నిర్వహణ, వాటర్ సంపు ద్వారా ప్రజలకు నీటిని అందించే ప్రక్రియ, భవిష్యత్తులో తలెత్తే అవకాశం ఉన్న సమస్యలు, వాటిని ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత సిబ్బందితో చర్చించారు. ప్రజలకు నిత్యం అవసరమైన తాగునీరు సక్రమంగా అందించడం మున్సిపాలిటీ బాధ్యతగా పేర్కొంటూ, సరఫరా వ్యవస్థలో ఎలాంటి అంతరాయాలు ఏర్పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పైప్‌లైన్ల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

కాలనీలోని తాగునీటి పైప్‌లైన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడైనా లీకేజీలు, పైప్‌లైన్ దెబ్బతినడం, నీటి సరఫరాలో అంతరాయాలు వంటి సమస్యలు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులు, సిబ్బంది స్పందించి పరిష్కరించాలని చైర్‌పర్సన్ సూచించారు. సమస్యలు తలెత్తిన తర్వాత స్పందించడం కంటే, అవి ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. వాటర్ సంపు నిర్వహణతో పాటు నీటి సరఫరాకు సంబంధించిన అన్ని అంశాలపై సిబ్బంది నిరంతరం దృష్టి సారించాలని తెలిపారు.

ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించడమే లక్ష్యం

వేసవికాలం సహా భవిష్యత్తులో నీటి అవసరాలు పెరిగే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, తాగునీటి సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. కాలనీలోని ప్రతి ప్రాంతానికి సక్రమంగా నీరు అందేలా వాటర్ లైన్‌మెన్‌లు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల నుంచి నీటి సరఫరాకు సంబంధించి ఫిర్యాదులు అందితే వాటిని నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించేందుకు ప్రయత్నించాలని స్పష్టం చేశారు. మున్సిపల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది మధ్య సమన్వయం ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని, తాగునీటి సరఫరాలో సమస్యలు పునరావృతం కాకుండా నిరంతర పర్యవేక్షణ అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రముఖ్ నగర్ కాలనీలో తాగునీటి సరఫరాకు సంబంధించి భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, నీటి సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేయడం లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, వాటర్ లైన్‌మెన్‌లు పాల్గొన్నారు.

రక్తదానం - జీవన దానం

- ఆమనగల్లు పోలీస్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదానం శిబిరం

-ఆమనగల్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వర్లు

ఆమనగల్లు, (వార్త సంధ్య)అక్టోబర్ 28.
రక్త దానం జీవన దానమని మీరిచ్చే కొద్దిపాటీ రక్తం మరోకరి జీవితంలో వెలుగులు నింపుతుందని ఆమనగల్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్. వెంకటేశ్వర్లు అన్నారు.పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా బుధవారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్ లో ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఆదేశాల మేరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి,ఏసీపీ జానకి రెడ్డి,హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సహకారంతో రక్తదాన శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళు లర్పిస్తూ, వారి సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని సీఐ పేర్కొన్నారు. ప్రమాదాలు, అత్యవసర వైద్య చికిత్సలు, శస్త్రచికిత్సల సమయంలో రక్తం అవసరమైన వారికి రక్తదాతలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ఆపదలో ఉన్న రోగులకు అవసరమైన రక్తాన్ని అందుబాటులో ఉంచేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. సమాజ సేవలో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని నిర్వాహకులు కోరారు. శిబిరం లో 102మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ముక్తాల వెంకటయ్య, నాగిల్ల జగన్, రమేష్, అనుష, శ్రీశైలం, మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్ మెన్ గుర్రం కేశవులు,కో ఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజీ గౌడ్,ఎస్సై సంతోష్ రెడ్డి, ఎఎస్సై రాంరెడ్డి, కండె భాస్కర్, క్లబ్ పీఆర్వో పాష,వివిధ రాజకీయ నాయకులు, కార్యకర్తలు లయన్స్ క్లబ్ సభ్యులు, పట్టణ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

స్వర్ణగిరిలో కార్తికేయ నృత్యక్షేత్ర విద్యార్థుల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు

- శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తి రసాన్ని పంచిన చిన్నారులు
- గురువుల మార్గదర్శకత్వంలో భారతనాట్యం, కర్ణాటక సంగీత ప్రదర్శనలు
-గరుడ సేవ సందర్భంగా ఆకట్టుకున్న నృత్యాలు, భక్తి గీతాల ఆలాపన

హైదరాబాద్, అక్టోబర్ 28 (వార్తసంధ్య): శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన శాస్త్రీయ నృత్య, సంగీత కార్యక్రమాల్లో కార్తికేయ నృత్యక్షేత్ర విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. అక్టోబర్ 10 నుంచి 26, 2026 వరకు జరిగిన ఈ కార్యక్రమాల్లో భాగంగా అక్టోబర్ 26న గరుడ సేవ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, భక్తి గీతాలు విశేషంగా నిలిచాయి. శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య అకాడమీ, శ్రీ నటరాజ నృత్య సంగీత అకాడమీ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులుగా బి. నాగేంద్ర యాదవ్, బి. దివ్య లక్ష్మి వ్యవహరించారు.

గురువుల శిక్షణలో శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు భారతనాట్యం, సంగీతంలో శిక్షణ పొందుతున్న కార్తికేయ నృత్యక్షేత్ర విద్యార్థులు గురువులు లలితా పద్మిని, గురు కుమారి బి. జాహ్నవి మార్గదర్శకత్వంలో వివిధ శాస్త్రీయ నృత్యాలను ప్రదర్శించారు. లలితా పద్మిని శిక్షణలో విద్యార్థులు పుష్పాంజలి, శ్లోకమాల, తాండవ గణపతి, అలారిప్పు వంటి సంప్రదాయ భారతనాట్య అంశాలను ప్రదర్శించారు. అన్నమాచార్యుల ప్రసిద్ధ సంకీర్తన 'ముద్దుగారే యశోద', 'తక్కువేమి మనకు'గా పేర్కొన్న కీర్తన, 'హరి మనా' కోలాటం వంటి ప్రదర్శనలతో భక్తి, సంప్రదాయ కళారూపాలను ఆవిష్కరించారు.

కర్ణాటక సంగీతంలోనూ విద్యార్థుల ప్రతిభ నృత్య ప్రదర్శనలతో పాటు విద్యార్థులు కర్ణాటక సంగీతంలోనూ తమ ప్రతిభను చాటారు. 'వినాయక విఘ్న నాశక', 'పలుకవే బంగారమాయెన' వంటి భక్తి గీతాలను ఆలపించారు. నృత్యం, సంగీతం సమన్వయంతో సాగిన ప్రదర్శనలు ఉత్సవాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థుల్లో కుమారి శ్రేయ, కుమారి సంజన, కుమారి సాహిత్య, కుమారి కీర్తి, కుమారి అమూల్య, కుమారి కృతిక, కుమారి జాహ్నవి, కుమారి గాయత్రి, కుమారి రేవతో పాటు లోలకపురి యేష్ణప్రీతి, త్రయి తుపురి, శ్రీ సాన్వి కందూరి, ప్రత్యూష దినేష్ తదితరులు ఉన్నారు. శాస్త్రీయ నృత్యం, సంగీతంపై విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించడంతో పాటు భారతీయ సంప్రదాయ కళలను భావితరాలకు పరిచయం చేయడంలో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి. గురువుల శిక్షణలో విద్యార్థులు ప్రదర్శించిన కళా నైపుణ్యం వారి సాధనకు నిదర్శనంగా నిలిచింది.

ఆధునిక రేడియేషన్ చికిత్సతో క్యాన్సర్ రోగులకు మెరుగైన ఫలితాలు...

-యశోదా ఆసుపత్రి (సికింద్రాబాద్)కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా॥ టి. శ్రావంతి..
- క్యాన్సర్ చికిత్సతో ప్రధాన లక్ష్యంవ్యాధిని నియంత్రించడం, తగ్గించడంతోపాటు రోగి జీవన నాణ్యతను మెరుగుపరచడం..
-అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో క్యాన్సర్ చికిత్సలో ఆధునిక రేడియేషన్ తొ మెరుగైన,కచ్చితమైన చికిత్స..
-సాధారణ కణజాలానికి తక్కువ నష్టం..

వార్త సంధ్య : వనపర్తి జిల్లా, ప్రతినిధి, అక్టోబర్ 28 క్యాన్సర్ చికిత్సలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని యశోదా ఆసుపత్రి సికింద్రాబాద్ బ్రాంచ్‌కు చెందిన కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ టి. శ్రావంతి వనపర్తి జిల్లా కేంద్రంలో ఎం వి ఆర్ బంకేట్ హాల్ లో క్యాన్సర్ కి ఆధునిక రేడియేషన్ చికిత్సలో మెరుగైన ఫలితాలు పొందవచ్చు అని,అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడారు.ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సకు అనేక ఆధునిక విధానాలు అందుబాటులో ఉన్నాయని, రోగి ఆరోగ్య పరిస్థితి, క్యాన్సర్ రకం, వ్యాధి దశను బట్టి చికిత్సను నిర్ణయిస్తారని,పేర్కొన్నారు.క్యాన్సర్ చికిత్సలో ప్రధాన లక్ష్యం వ్యాధిని నియంత్రించడం లేదా తగ్గించడంతోపాటు రోగి జీవన నాణ్యతను మెరుగుపరచడం, చికిత్స వల్ల కలిగే దుష్ప్రభావాలను సాధ్యమైనంత వరకు తగ్గించడం అని వివరించారు. అవసరమైన చికిత్సకు ఆటంకం కలగకుండా దుష్ప్రభావాలను తగ్గించేందుకు వైద్యులు తగిన జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు.అధునాతన రేడియేషన్ చికిత్సతో ప్రయోజనాలుఆధునిక రేడియేషన్ యంత్రాలు క్యాన్సర్ ఉన్న ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకుని చికిత్స అందించేందుకు ఉపయోగపడతాయని డాక్టర్ శ్రావంతి రెడ్డి వివరించారు. దీనివల్ల చుట్టుపక్కల ఉన్న ఆరోగ్యకరమైన కణజాలానికి కలిగే నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. చికిత్సను మరింత ఖచ్చితత్వంతో అందించేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

అడాప్టివ్ రేడియోథెరపీతో చికిత్సలో మార్పులు...

రోగి శరీరంలో చికిత్స సమయంలో చోటుచేసుకునే మార్పులను బట్టి రేడియేషన్ చికిత్స ప్రణాళికను అవసరానికి అనుగుణంగా సవరించే విధానాన్ని అడాప్టివ్ రేడియోథెరపీ అంటారని వివరించారు.ఈ విధానం ద్వారా రోగి పరిస్థితికి అనుగుణంగా చికిత్సను మరింత సమర్థవంతంగా అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.ఫాస్ట్ ఇమేజింగ్ టెక్నాలజీతో సమయం ఆదాఆధునిక ఇమేజింగ్ సాంకేతిక పరిజ్ఞానంతో కొన్ని స్కానింగ్ ప్రక్రియలను ఒకే శ్వాసలో పూర్తి చేయగలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీనివల్ల స్కానింగ్ సమయం తగ్గడంతోపాటు రోగులకు చికిత్స సమయంలో మరింత సౌకర్యం కలుగుతుందని వివరించారు.

ప్రతి క్యాన్సర్ రోగికి ఒకే రకమైన చికిత్స సరిపోదు... రోగి పరిస్థితిని పూర్తిగా అంచనా వేసిన తర్వాతే వైద్యులు తగిన చికిత్సా విధానాన్ని ఎంపిక చేస్తారని తెలిపారు.క్యాన్సర్ చికిత్స విషయంలో నిపుణులైన వైద్యుల సలహాలు,సూచనలు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో యశోదా ఆసుపత్రి జి. తిరుపతి రెడ్డి,సతీష్ చౌదరి (మార్కెటింగ్ విభాగం),యశోదా ఆసుపత్రి, సికింద్రాబాద్ బ్రాంచ్ క్యాన్సర్ రోగుల చికిత్సకు ఆధునిక రేడియేషన్ మెరుగైన ఫలితాలు లభిస్తాని వివరించారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

- బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్నరీరి నరసింహ
-ఎమ్మెల్సీ ఓటు నమోదు నవంబర్ 6 చివరి తేదీ

దేవరకొండ, (వార్త సంధ్య) అక్టోబర్ 28. బుధవారం చందంపేట బీజేపీ మండల శాఖ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కన్వీనర్ పాత్లావత్ అంజినాయక్ ఆధ్వర్యంలో చందంపేట మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నూతన ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కేంద్రంను ప్రారంభించడం జరిగింది. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్లో మరియు ప్రభుత్వ పాఠశాల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ, ఎమ్మెల్సీ నియోజకవర్గ కన్వీనర్ నక్క వెంకటేష్ మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా నూతనంగా ఏర్పాటుచేసిన నమోదు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. "పట్టభద్రుల ఓటు... మార్పుకు నాంది కావాలి! యువత భవిష్యత్తుకు భరోసా కావాలి! **నిరుద్యోగుల ఆశలకు అండగా నిలవాలి!** విద్యావంతుల హక్కుల సాధనకు బాటలు వేయాలి!" ప్రజా సమస్యల పరిష్కారం, నిరుద్యోగ యువతకు న్యాయం, పట్టభద్రుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుదాం. ఈ కార్యక్రమంలో చందంపేట మండల అధ్యక్షులు గుంటోజు వినోదా చారి, నేరడుగొమ్ము మండల అధ్యక్షులు నాగిళ్ళ ఆంజనేయులు, సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ జెల్దా భాస్కర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండాల అంజయ్య, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి చిత్రం ఉదయ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు చండిశ్వర్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి జూలూరి శ్రీను,జిల్లా నాయకులు రెడ్డి శంకర్, శంకర్,యాదయ్య, చుక్కబోట్ల అనిల్,మండల ప్రధాన కార్యదర్శి లింగాల శివకృష్ణ,కోశాధికారి గుండెబోయిన ఆంజనేయులు, బచ్చనబోయిన అజయ్ నాయకులు పాల్గొన్నారు.

పొంగులేటి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

పోలంపల్లి తండా యూపీఎస్‌లో సేవా కార్యక్రమం

సింగరేణి ప్రతినిధి, అక్టోబర్ 28 (వార్త సంధ్య): తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సింగరేణి మండలం పరిధిలోని పోలంపల్లి తండా ఉన్నత ప్రాథమిక పాఠశాల (యూపీఎస్)లో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. మంత్రి జన్మదినాన్ని సేవా దృక్పథంతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. PSR మండల యూత్ ప్రెసిడెంట్ జర్పల ధోని నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేశారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఈ సందర్భంగా జర్పల ధోని నాయక్ మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో యువత ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ఉద్దేశంతోనే ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడం, వారికి అవసరమైన విద్యాసామగ్రిని అందించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక యువజన నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను అడ్డుకోవాలి!

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) అక్టోబర్ 28.

హైదరాబాదులో ప్రభుత్వ భూములను పోరీష అధికారులు రెవిన్యూ అధికారులు దేవాలయ భూములను రజాకార్లు నీటికే ఆక్రమిస్తున్నారని నిజాం వారసుల పేరిట ఇప్పటికి తప్పుడు పత్రాలతో రాష్ట్రంలో విలువైన భూములు కబ్జాలు చేస్తున్నారని వెంటనే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు రాముడు విగ్రహం తొలగించిన శ్రీరాం చౌక్ చుట్టుపక్కల ప్రాంతాలు అమ్మవారి దేవాలయాలది చట్టం పేరు చెప్పి శ్రీరాముల విగ్రహాన్ని తొలగించిన అబిడ్స్ పోలీస్ స్టేషన్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూమి ఆక్రమణలు నిర్మింపబడిన ది నిర్మించిన మహాత్మా గాంధీ బస్టాండు దేవాలయం భూమిలో నిర్మించారని బంజారా హిల్స్ రోడ్ నెంబర్లు నరసింహస్వామి ఆలయానికి చెందిన 47 ఎకరాల 19 సెంట్లు భూమిని ఏమైందని ఆయన ప్రశ్నించారు ఐసీసీ భవనం దేవాలయ భూములు కట్టిందేనా ప్రభుత్వం స్పష్టం చేయాలని భాగ్యనగరంలోని 3 వేల ఎకరాలు తొమ్మిది గుంటలు రికార్డులు ఎక్కడ అని ప్రభుత్వం హిందూ సమాజానికి లెక్కలు చెప్పాల చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు మన ప్రాంతంలో ఇస్లామిక్ మతోన్మాద పాలనపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొమరం భీమ్ చాకలి ఐలమ్మ దాశరథి కాలోజీ స్వామి రామానంద్ తీర్థ మహనీయులు నివాళులు అర్పించి నాయకులు నిజాం ఆకృత్యాల మాట్లాడడం వారి కుహన సెక్యులర్ రీజానికి నిదర్శమని ఆయన చెప్పారు ఈ సమావేశంలో మట్టు మందిర్ అఖిలభారత సంయోజక్ రామరాజు సునీత రామ్మోహన్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ సంస్థ వారసత్వంపై మతోన్మాదృద్దిన తప్పుడు చరిత్రలు తూర్పువేయాలని వారు డిమాండ్ చేశారు

ఎంపీ వద్దిరాజును సత్కరించిన మున్నూరుకాపు ప్రముఖులు

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) అక్టోబర్ 28. : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, కోశాధికారి కంచి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పందిరి వేణు, కార్యదర్శి దేవుళ్ళ అరుణ్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు వాసుదేవుల వెంకట నర్సయ్య, ప్రధాన కార్యదర్శి నేతి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఖమ్మంలో బుధవారం జరిగిన సంఘం జిల్లా శాఖ విస్తృత కార్యవర్గ సమావేశానికి హాజరైన వారు,ఆ తర్వాత బురహాన్ పురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్రను కలిసి ఆయన్ను శాలువాతో సత్కరించారు.

సంపాదకీయం

నాడు భరోసా.. నేడు నిరాశ

తెలంగాణ రాజకీయ యవనికపై కరోనా మహమ్మారి వేళ కేసీఆర్ అనుసరించిన సంక్షోభ పరిష్కార మనస్తత్వం, నాయకత్వం, నేటి ఎల్ నినో, కరువు పరిస్థితుల్లో ఇప్పటి పాలకుల అవలంబిస్తున్న ఆత్మరక్షణ నాయకత్వ వైఖరి మధ్య ఉన్న అంతరాన్ని ప్రజలు గమనిస్తున్నారు. మహమ్మారి ప్రబలినప్పుడు ప్రాణభయం మనిషిని కుంగదీస్తే, కరువు వచ్చినప్పుడు పంట నష్టం, అప్పులు, కుటుంబ పోషణపై కలవరం, సామూహిక భయాందోళనలను తీవ్రతరం చేస్తాయి. ఇలాంటి సమయంలో పాలకుని నుంచి వచ్చే సందేశం ప్రజలకు ప్రమాద తీవ్రతను తట్టుకునేందుకు ఆత్మస్థైర్యాన్ని ఇచ్చేందుకు దోహదపడుతుంది. కరోనా విలయతాండవం చేసిన 2020, 2021 నాటి విపత్కర పరిస్థితులను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువలేరు. ప్రపంచమంతా మరణభయంతో వణికిపోయింది. అంతర్జాతీయ వైద్య సంస్థలే చేతులెత్తేసి, భూగోళమంతా శవాల దిబ్బలుగా మారుతుందన్న నివేదికలు ప్రాణభయాన్ని తీవ్రతరం చేసినప్పుడు, అసెంబ్లీ వేదికగా, విలేకరుల సమావేశాల ద్వారా కేసీఆర్ ఇచ్చిన భరోసా జనానికి సాంత్వననిచ్చే ఔషధంలా పనిచేసింది. 'ఎంత ఖర్చయినా వెనకాడం, వేయి కోట్లయినా పెడతాం. ఎంత మందికైనా చికిత్స చేసే ఆక్సిజన్ పడకలు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది' అని అసెంబ్లీ సాక్షిగా ఆయన చెప్పిన మాటల్లో ప్రజలకు వినిపించింది చిట్టా పద్దుల గణాంక ప్రదర్శన కాదు. తమను ప్రభుత్వం ఒంటరిగా వదిలిపెట్టదనే భరోసా. ఎంతటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదనే సందేశం. ఇదే ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచింది. రాజకీయ మనస్తత్వశాస్త్రంలో సంక్షోభ సమయాల్లో ప్రజల భయాన్ని అదుపులో ఉంచి, వారిలో భద్రతా భావాన్ని పెంపొందించే నాయకత్వాన్ని సైకలాజికల్ కాన్‌సైన్‌మెంట్‌గా అభివర్ణిస్తారు. ప్రమాదాన్ని అంగీకరిస్తూనే, దాన్ని ఎదుర్కొనే శక్తి తమకు ఉన్నదనే నమ్మకాన్ని ప్రజల్లో నిలబెట్టడం దీని అసలు సారాంశం. విపత్తును ప్రజల సమస్యగా మాత్రమే చూడకుండా.. ప్రభుత్వ బాధ్యతగా స్వీకరించడమే కేసీఆర్ వైఖరి. ఇప్పుడు మాత్రమే కాదు. తెలంగాణ తెస్తానని ఇంత సద్దిమూట కట్టుకొని సిద్దిపేట నుంచి బయలుదేరిన నాడు 'పిడికెడంత లేడు.. పిట్టపిల్లకు కొరగాడు.. ఈయనే తెలంగాణ తెత్తడట' అని మూతులు తిప్పుకొన్నప్పుడు తొణకకుండ, ప్రతికూలతల మధ్య లక్ష్యంపై నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, ఇతరుల్లో ఆ నమ్మకాన్ని రగిలించడంలోనూ కేసీఆర్‌ది ఇదే భావోద్వేగ స్థిరత్వం.తెలంగాణ చేతికి అందిన నాడు రాష్ట్రమంతటా సాగు సంక్షోభం, జల సంక్షోభం, కరెంట్ సంక్షోభం, బతుకు సంక్షోభంతో కూరుకుపోయి ఉన్నది. ఆ నేపథ్యంలో తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అసెంబ్లీలో ప్రసంగించారు... 'మనకు నీళ్లు లేకపోతే జీవితం లేదు, రాష్ట్రమే లేదు, బతుకే లేదు. తాగునీళ్లకైనా, సాగునీళ్లకైనా, పరిశ్రమలకైనా, గృహావసరాలకైనా నీళ్లు కావాలి. కాబట్టి నీళ్లు తేవాలి. దానికి ఎంత ఖర్చవుతుంది? ఎంత అప్పవుతుంది? అవన్నీ అర్థం వర్థం లేని మాటలు. అధ్యక్షా! ప్రజల మనుగడ దృష్ట్యా ప్రభుత్వాలు ప్రాధాన్యతలను మార్చుకోవాలి. తెలంగాణకు ఎత్తిపోతల సాగునీటి పథకాలు తప్ప వేరే మార్గం లేదు. రైతులు ధనిక రైతులు అయ్యేవరకు, అప్పుల బాధ తీరేవరకు ఉచిత కరెంట్ ఇస్తాం, ఉచితంగానే ఎత్తిపోతల నీళ్లు ఇస్తాం, పెట్టుబడి అందిస్తాం' అనే ఆలోచన నీటి కొరతను ప్రకృతి విధించిన శిక్షగా అంగీకరించి కూర్చోవడం కాకుండా, దాన్ని అధిగమించడం ప్రభుత్వ బాధ్యతగా చూడాలన్నది ఆయన వైఖరిలోని రాజకీయ అంతర్భాగం. 2014లో 80 లక్షల ఎకరాలున్న సాగు విస్తీర్ణం 2022-23 నాటికి 2.2 కోట్ల ఎకరాలకు పెరిగింది. ధాన్యం ఉత్పత్తి 68 లక్షల టన్నుల నుంచి 3 కోట్ల టన్నులకు ఎగబాకింది. మిషన్ కాకతీయ కింద వేలాది చెరువుల పునరుద్ధరణ జరిగింది. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు వంటి సంక్షేమ రక్షణ వలయం రైతులో ఒక బలమైన మనోస్థైర్యాన్ని నిర్మించాయి. ఏం జరిగినా ప్రభుత్వం తమ వెనుక ఉన్నదనే ఆ ధీమా, కరోనా కాలంలో మరింత స్పష్టంగా కనిపించింది. కరోనా వేళ కేసీఆర్ ఆలోచన, దిశానిర్దేశంతో పటిష్ఠమైన కార్యాచరణ అమలు జరిగింది. వైద్య రంగానికి యుద్ధప్రాతిపదికన రూ.1,000 కోట్లు, 28,000కు పైగా ఆక్సిజన్ పడకలు, ప్రైవేట్ దోపిడీని అడ్డుకునే ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు, జిల్లా కేంద్రాల్లో ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటయ్యాయి. లాక్‌డౌన్ వేళ డబుల్ ఇంజిన్ సర్కార్ నడుస్తున్న రాష్ట్రాల్లో రైతులు రోడ్లపై పడి అలమటిస్తే.. తెలంగాణలో కేసీఆర్ సంస్కరణలు గ్రామదేవతలై రైతులను కాపాడుకున్నాయి. 6,400కు పైగా కొనుగోలు కేంద్రాలు పెట్టి గ్రామాల్లోనే ధాన్యం కొన్నారు. 87.59 లక్షల ఆహార భద్రత కార్డుదారులకు మనిషికి 12 కేజీల బియ్యం, కుటుంబానికి రూ.1,500 నగదు సాయం అందించారు. 3.35 లక్షల మంది వలస కార్మికులను గుర్తించి బియ్యం, నగదు అందించి ఆదుకున్నారు. సంక్షోభాల వేళ ప్రజలను ఆదుకోవడంలో 'సంరక్షక నాయకత్వాన్ని' మించిన రాజనీతి లేదని నిరూపించారు. కానీ అందుకు భిన్నమైన ధోరణి నేడు కరువు పరిస్థితులపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో కనిపిస్తున్నది. 'తాగటానికే నీళ్లు లేవు.. వ్యవసాయానికి ఏడ తేమ' అని ముందుగానే తేల్చిచెప్పడం ఆత్మరక్షణ వైఖరిని, పరిపాలనాపరమైన నిస్సహాయతను బయటపెట్టింది. పంట చేతికొచ్చే దశలో ఉన్న రైతుకు ఈ మాటలు శరాఘాతాలు. పంట చేతికొచ్చే దశలో ఉన్న రైతుకు సాగునీటి లభ్యతపై ప్రభుత్వం నుంచి వినిపించాల్సింది నిరాకరణ ప్రకటన మాత్రమేనా? అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, పంటల అవసరాలు, ప్రాజెక్టుల నిర్వహణ, ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికలపై సమగ్ర కార్యాచరణను ప్రకటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? రైతు పొలంలో పంట ఎండిపోతే నష్టం అతడి కుటుంబానికే పరిమితం కాదు. అప్పుల చెల్లింపులు, తదుపరి పంట పెట్టుబడి, కూలీల ఉపాధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ.. అన్నీ దాని ప్రభావానికి లోనవుతాయి. ఈ సామాజిక వాస్తవాన్ని గుర్తించిన పాలకుడు ముందుగానే భయాన్ని అనివార్యంగా ప్రకటించడు. ఇక్కడే డిఫెన్సివ్ లీడర్‌షిప్, లెర్న్డ్ హెల్ప్‌లెస్‌నెస్ (పరిస్థితులను మార్చలేమనే నిస్సహాయ భావన) వంటి మనస్తత్వశాస్త్ర భావనలు చర్చకు వస్తాయి. సమస్యను పరిష్కరించేందుకు మార్గాలను అన్వేషించకుండా, పరిమితులను ముందుకు తెచ్చి బాధ్యతను తగ్గించుకునే ధోరణి ప్రజల్లో నిస్సహాయతను పెంచుతుంది.

జెండా ఎగరేస్తే జైలుకా?

జాతీయ జెండా ఎగరేస్తే జైలుకు పంపే దేశంలో ఇప్పుడు మనమున్నామా? ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి నిరసన తెలిపిన కాక్రోచ్ జనతా పార్టీకి చెందిన అశుతోష్ రంకా, సౌరవ్ దాస్ నిర్బంధం ఈ ప్రశ్నను మరోసారి ముందుకు తెచ్చింది. అయితే వారిని కేవలం జాతీయ జెండా ఎగురవేసినందుకే నిర్బంధించారని చెప్పడం సరైనది కాదు. అనుమతి లేని ప్రవేశం, గతంలో ఇచ్చిన శాంతిభద్రతల హామీల ఉల్లంఘన, మళ్లీ అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడే అవకాశాల వంటి ఆరోపణలను అధికారులు ప్రస్తావించారు. అక్టోబర్ 14న వారిని ఐదు రోజుల నిర్బంధానికి పంపగా, అక్టోబర్ 19న మరో రెండు రోజులు పొడిగించారు. అక్టోబర్ 21న, జంతర్ మంతర్‌కు తిరిగి అధికారిక నిరసన స్థల హోదా లభించే వరకు అక్కడ నిరసనలకు పిలుపునివ్వబోమని లిఖితపూర్వక హామీ ఇచ్చిన అనంతరం విడుదల చేసినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ పరిణామాలను ఇద్దరు కార్యకర్తల అరెస్టు, విడుదలగా మాత్రమే చూడలేం. నిరసన హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రభుత్వ నియంత్రణ, జాతీయ జెండా గౌరవం మధ్య ఉన్న సంబంధాన్ని పరిశీలించాల్సిన సందర్భమిది.

జంతర్ మంతర్: ప్రజల గొంతుక దశాబ్దాలుగా రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, వివిధ ప్రజా ఉద్యమాలకు జంతర్ మంతర్ వేదికగా నిలిచింది. పార్లమెంటుకు సమీపంలో ప్రజలు తమ సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లే ముఖ్యమైన ప్రదేశమది. నిరసనలకు ఎలాంటి ఆంక్షలూ ఉండకూడదని చెప్పలేం. స్థానిక ప్రజల హక్కులు, శాంతిభద్రతలు, ట్రాఫిక్ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని కొన్ని నియంత్రణలు విధించవచ్చు. కానీ నిరసనలకు సరైన, న్యాయబద్ధమైన ప్రత్యామ్నాయ స్థలాలను చూపించాలి. ఏదో తూ తూ మంత్రంగా చూపించామని చెబితే సరిపోదు. అక్కడ నిరసన తెలిపే ప్రజల గొంతు మీడియాకు, పాలకులకు చేరే అవకాశం ఉందా అన్నదే ముఖ్యం. 2018లో మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ కేసులో సుప్రీంకోర్టు శాంతియుత నిరసన హక్కును గుర్తిస్తూనే, ఇతరుల హక్కులు, ప్రజల శాంతిని కాపాడేందుకు తగిన నియంత్రణలు అవసరమని స్పష్టం చేసింది.

జెండా ఎగరేయడం నేరమా? రాజ్యాంగంలోని 19(1)(ఎ) అధికరణం భావప్రకటనా స్వేచ్ఛను, 19(1) (బి) అధికరణం శాంతియుతంగా, నిరాయుధంగా సమావేశమయ్యే హక్కును కల్పిస్తున్నాయి. ఈ హక్కులు సహేతుకమైన రాజ్యాంగ పరిమితులకు లోబడి ఉంటాయి. 2004లో భారత ప్రభుత్వం వర్సెస్ నవీన్ జిందాల్ కేసులో సుప్రీం కోర్టు గౌరవప్రదంగా జాతీయ జెండాను ఎగురవేయడం భావప్రకటనా స్వేచ్ఛలో భాగమని గుర్తించింది. అదే సమయంలో, జాతీయ గౌరవ అవమాన నిరోధక చట్టం -1971లోని సెక్షన్ 2 జాతీయ పతాకాన్ని నిర్దిష్ట విధాలుగా అవమానించే చర్యలను శిక్షార్హంగా పరిగణిస్తుంది. అయితే ప్రభుత్వ విధానాలను విమర్శించడం, జెండాను అవమానించడం రెండూ ఒకటి కావు. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం, ఈ ఇద్దరిపై జాతీయ గౌరవ చట్టం కింద ప్రత్యేక అభియోగం నమోదైనట్లు నిర్ధారణ కాలేదు. అందువల్ల వారిని జెండా అవమానించినందుకు నిర్బంధించారని చెప్పడం తగదు. అయితే, ఈ కేసులో అధికారుల వాదనలను విస్మరించలేం. చట్టబద్ధమైన ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉంది. కానీ తీసుకున్న చర్య అవసరమైనదా? ఐదు రోజుల నిర్బంధం తప్పనిసరైందా? తక్కువ కఠినమైన ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నాయా? అనే ప్రశ్నలకు కూడా సమాధానాలు అవసరం. ఈ చర్య రాజకీయ కక్ష సాధింపేనని నిర్ధారించడానికి ఆధారాలు కావాలి. అదే సమయంలో చర్యల సముచితతను ప్రశ్నించడం ప్రజాస్వామిక హక్కు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలి; రాజకీయ అభిప్రాయాల ఆధారంగా దాని అమలులో తేడాలు ఉండకూడదు.

భారత స్వాతంత్ర్య పోరాటంలో త్రివర్ణ పతాకం వలస పాలనపై అసమ్మతికి, స్వయం పాలన ఆకాంక్షకు ప్రతీకగా నిలిచింది. ఆ చరిత్రను గుర్తు చేసుకోవడం అంటే నేటి పాలనను బ్రిటిష్ పాలనతో సమానంగా చూడడం కాదు. స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కుల విలువను గుర్తించడం. దేశభక్తి అంటే ప్రభుత్వ నిర్ణయాలన్నింటినీ అంగీకరించడం కాదు. దేశాన్ని ప్రేమిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించవచ్చు. జాతీయ జెండాను గౌరవిస్తూ పాలకుల విధానాలను విమర్శించవచ్చు. చట్టాన్ని గౌరవిస్తూనే దాని అమలులోని లోపాలను ప్రశ్నించవచ్చు. జెండా ప్రజలది. రాజ్యాంగం ప్రజలది. దేశం కూడా ప్రజలదే. నిరసనలకు చట్టబద్ధమైన పరిమితులు ఉండవచ్చు. కానీ ఆ పరిమితులు ప్రజల గొంతును మూయడానికి సాధనాలుగా మారకూడదు. జాతీయ జెండా గౌరవాన్ని కాపాడటంతోపాటు, అది ప్రతిబింబించే స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, పౌర గౌరవాన్ని పరిరక్షించడం కూడా ప్రభుత్వ బాధ్యతే. అదే త్రివర్ణ పతాకం మనకు అందించే అసలు సిసలైన సందేశం!

కాక్రోచ్ జనతా పార్టీకి కఠిన పరీక్ష!

2026 మే 16న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆవిర్భవించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన ఓ వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో రాజకీయ కార్యకర్త అభిజిత్ దీప్సి 'కాక్రోచ్' అనే పద్యాన్ని యువత ఉద్యమానికి ప్రతీకగా మలచారు. నీట్ పరీక్షలో వైఫల్యాలు, వివాదాలతో విసిగిపోయిన యువతను సమీకరించేందుకు ఈ పార్టీని ఏర్పాటు చేశారు.

ఓ జోక్‌గా ప్రారంభమైన పరిణామం రాజకీయ ఉద్యమంగా మారింది. యువతలో కొందరిని ఆకర్షించిన ఈ ఉద్యమం సంప్రదాయ పార్టీల్లో కలవరం సృష్టించింది. వారసత్వ రాజకీయాలు, ప్రజలకు దూరంగా ఉండటం వంటి కారణాలతో ఇప్పటికే విమర్శలు ఎదుర్కొంటున్న పార్టీలు.. నేపాల్ వంటి దేశాల్లో జరిగిన యువత ఉద్యమాల తరహాలో భారత్‌లోనూ రాజకీయ మార్పులు వస్తాయేమోనని ఆందోళన చెందుతున్నాయి. తమిళనాడులో నేడుమ విజయ సాధించిన ఎన్నికల విజయమూ సంప్రదాయ పార్టీలను కలవర పెడుతోంది.

సీజేపీ సాధించిన విజయాలు

నీట్ వివాదంపై సామాజిక మాధ్యమాల ద్వారా యువతను సమీకరించడం సీజేపీకి ప్రధాన విజయమాక నిలిచింది. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన నిరసనలు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చాయి. ఈ ఆందోళన నేపథ్యంతో 2026 జూలైలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అయితే, ప్రతిపక్షాలు కూడా అప్పటికి ఆయన రాజీనామాని డిమాండ్ చేస్తున్నాయి. ఆగస్టు నుంచి సీజేపీ మరింత దూకుడుగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సవాళ్లు విసరడం ప్రారంభించింది. ఇదే సమయంలో ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎన్ఎస్ఆర్) లో అర్హత పేర్లు తొలగించడంపై ఆలోచనలతో ఎన్నికల సంఘం వివాదాల్లో చిక్కుకుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను ఇండియా కూటమి తో పాటు ఇతర ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ అంశాన్ని అందుకుంటున్న సీజేపీ కూడా జంతర్‌మంతర్ వద్ద నిరసనలకు పిలుపునిచ్చింది.

సీజేపీ ముందున్న ఏడు సవాళ్లు

1. నీట్కు మించి సమస్యలు కావాలి: నీట్ వివాదంతో వచ్చిన గుర్తింపు దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు ఉన్నట్లు భావనను సీజేపీకి కలిగించి ఉండవచ్చు. కానీ, ఆ అంశం తర్వాత ప్రజలను సమీకరించగలిగే బలమైన సమస్యలను గుర్తించడం కష్టమైంది. ఎన్నికల సంఘం వివాదం మరో అవకాశాన్ని ఇచ్చినైనా, నీట్ తరహాలో ప్రజల స్పందనను రేకెత్తించే అంశాలను నిరంతరం గుర్తించడం సులభం కాదు.

2. జాతీయస్థాయి నాయకుడు లేకపోవడం: 2011 అవినీతి వ్యతిరేక ఉద్యమంలో 'అన్నా హజారే'తో అన్న బంధం అరవింద్ కేజ్రీవాల్‌కు విశ్వసనీయతను తెచ్చిపెట్టింది. ఆ తర్వాత ఆయన ఎన్నికల రాజకీయాల్లో విజయం సాధించారు. సీజేపీ మాత్రం అన్నా హజారే వంటి ప్రచారడైన, గౌరవం కలిగిన నాయకుడు లేడు. దేశవ్యాప్తంగా నమ్మకం సంపాదించాలంటే విశ్వసనీయ నాయకత్వాన్ని నిర్మించుకోవాలి.

3. ఆర్భాటపు ప్రకటనలు: సీజేపీ నాయకులు భారీ ప్రకటనలు, హెచ్చరికలు ఆ పార్టీ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. సెప్టెంబరు 24, 2026న పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్సి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు రెండు రోజుల గడువు విధించారు. లేకపోతే ఢిల్లీలోని జంతర్‌మంతర్ వరకు పాదయాత్ర చేపట్టామని ప్రకటించారు. అయితే, దాదాపు 30 రోజులు గడిచినా కార్యచరణ కనిపించలేదు. ఇలాంటి ప్రకటనలు ఆచరణలోకి రాకపోతే ప్రజల్లో నమ్మకం పూర్తిగా దెబ్బతింటుంది.

4. నిధులపై పారదర్శకత అవసరం: సీజేపీకి నిధులు ఎక్కడి నుండి వచ్చాయి? దాని వెనుకఎవరున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొన్ని మీడియా కథనాల్లో విదేశీ నిధుల ప్రస్తావనపై అనుమానాలు వ్యక్తమవుటపటికి, అవి నిరాధార అయిన వాస్తవాలు కావు. ఈ అనుమానాలను తెరదించడానికి నిధుల సమీకరణ, వినియోగంపై పూర్తి పారదర్శకత పాటించాలి.

5. జంతర్‌మంతర్ వేదికను కోల్పోవడం: జంతర్‌మంతర్ సీజేపీకి జాతీయ స్థాయిలో గుర్తింపు పొట్ల అంతర్జాతీయంగా కూడా ఖ్యాతిని తెచ్చిపెట్టింది. పార్లమెంట్ భవనానికి కేవలం 200 మీటర్ల దూరంలో, ఢిల్లీలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో ఇది ఉంది. జంతర్‌మంతర్ను వేదికగా చేసుకుని ఆందోళన చేస్తే విస్తృత ప్రచారం లభించడమే కాకుండా, పెద్ద ఎత్తున జనాన్ని ఆకర్షించే అవకాశం ఉంటుంది. నీట్ నిరసనల తర్వాత ఢిల్లీ పోలీసులు జంతర్‌మంతర్లో నిరసన ప్రదర్శనలకు వేదికగా ఉపయోగించడాన్ని రద్దు చేశారు. ఇది కాక్రోచ్ జనతా పార్టీకి ఎదురైన అతిపెద్ద నష్టం. జంతర్‌మంతర్ వేదికను కోల్పోవడం కాక్రోచ్ జనతా పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బగా మారింది.

6. భారత్‌ను ఇతర దేశాలతో పోల్చలేం: ఇతర దేశాల్లో యువతపెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చిప్రభుత్వాలను కూలదోసినట్లు భారత్‌లోనూ జరుగుతుందని సీజేపీ భావిస్తోంది. అయితే, భారత్‌ను నేపాల్, బంగ్లాదేశ్ లేదా ఫ్రాన్స్ వంటి దేశాలతో పోల్చలేం. ఇతర దేశాలతో పోల్చిభారత్‌లో సంక్షేమ వ్యవస్థ ఎంతో విస్తృతంగా ఉంది. ఈ వ్యవస్థ చాలా బలమైనది. అంతేకాదు, దాదాపు 200 ఏళ్లగా రాజ్యాంగంసాగుతోంది.

7. భవిష్యత్తు పాత్రపై స్పష్టత కావాలి: సీజేపీ ఒక సన్యుందు సంస్థనా (ఎన్జీఓ) కొనసాగాతా? లేక రాజకీయ పార్టీగా రూపాంతరం చెందాలా? అన్నది తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఒకవేళ రాజకీయ పార్టీగా ఏర్పడితే, లేదా ఇండియా కూటమిలో చేరినా తనకంటూ ఉన్న ప్రత్యేకతను కోల్పోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, రాజకీయాల్లో వారసత్వాన్ని ప్రోత్సహిస్తున్న విమర్శలను కూడా ఎదుల్కోవాల్సి వస్తుంది. సీజేపీ రాజకీయాల్లో రావడం ప్రతి పక్షాలకు ఇష్టం లేదు. అది తమకు మద్దతుగా నిలవలే తప్ప, నేరుగా రాజకీయాల్లోకి దిగకూడదనుడే వాటి అభిమతం.

ఇకపై ఏం చేయాలి?

ఎ.నియతంగా వ్యవహరించాలి: అహంకారపూరిత ప్రకటనలు, ప్రభుత్వాన్ని కాలదోస్తామని హెచ్చరికలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. రాజకీయ మార్పు కోసం పోరాడటం ప్రజాస్వామ్య హక్కు అయినప్పటికీ, ఆది బాధ్యతయుతంగా సాగాలి. అర్భాటపు మాటల కంటే ఆచరణ సాధ్యమైన లక్ష్యాలపై దృష్టి పెట్టాలి.

బి.తప్పులను అంగీకరించి కొత్త ప్రణాళికలు రూపొందించాలి: 1918లో ఇయన్‌వాల్‌గార్డన్ పతన తర్వాత మహాత్మా గాంధీ తన ఉద్యమాన్ని ఉపసంహరించుకుని, తన తప్పును "హిమాలయన్ బండార్"గా అంగీకరించారు. గాంధీ వంటి నాయకుడే తప్పులను ఒప్పుకున్నప్పుడు సీజేపీ కూడా తన వ్యూహాల్లో లోపాలను గుర్తించి, అవసరమైతే మార్పుకోవాలి. ప్రస్తుత ప్రణాళికలు గమ్యం లేని ప్రయాణంలా కనిపిస్తున్నందున కొత్త ఆలోచన అవసరం.

సి.ప్రచార ఆర్భాటం కొరుకునే ప్రముఖులకు దూరంగా ఉండాలి: సీజేపీకి మద్దతు ప్రకటించే కొందరు ప్రముఖులు ఉద్యమం కంటే మీడియా ప్రచారానికే ప్రాధాన్యమిస్తున్నారన్న అభిప్రాయాలున్నాయి. అలాంటి వ్యక్తులపై ఆధారపడకుండా, ప్రజా సమస్యల పట్ల నిబద్ధత కలిగిన యువతకు, కొత్త నాయకత్వానికి ప్రాధాన్యమివ్వాలి.

డి.సంప్రదాయ పార్టీల వ్యూహాలను అర్థం చేసుకోవాలి: సీజేపీ ఎదుగుదలకు బీజేపీ తో పాటు ఇండియా కూటమి కూడా తమకు సవాలుగా భావించే అవకాశం ఉంది. కొత్త రాజకీయ శక్తులు ఎదగడాన్ని సంప్రదాయ పార్టీలు సులభంగా అంగీకరించకపోవచ్చు. ఈ నేపథ్యంలో ఇతర పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా కాకుండా, స్వతంత్ర లక్ష్యాలు, స్పష్టమైన సిద్ధాంతాలతో సీజేపీ ముందుకు సాగాలి. సీజేపీ భవిష్యత్తులో ఎటువంటి అడుగులు వేస్తుందో కాలమే నిర్ణయిస్తుంది! ప్రస్తుతానికైతే, ఈ పార్టీ కొత్త ఆలోచన నలు, విభిన్న వ్యూహాల విషయంలో వెనకబడినట్లే కనిపిస్తోంది!

వార్తసంధ్య
www.vaarthasandhya.com

ఎస్టిపిపి లో మల్టీ ఏజెన్సీల మాక్ డ్రిల్

జైపూర్, (వార్త సంధ్య) అక్టోబర్ 28.
జైపూరు మండలంలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఆక్టోపస్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ వారి ఆధ్వర్యంలో ఆక్టోపస్ పోలీసు టీం, సిఐఎస్ఎఫ్, సింగరేణి రెస్క్యూ టీం, డిస్ట్రిక్ ఫైర్ డిపార్టుమెంటు, హెల్త్ డిపార్టుమెంటు, ఎస్టిపిపి ఫైర్ అండ్ సేఫ్టీ టీం కలసి "యాంటి టెర్రర్ ఎటాక్- మాక్ డ్రిల్" చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్నారు. ముందుగా వీరికి ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి, జిఎం ఎస్టిపిపి కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం (పిసిఎస్) వి.వి. సుధాకర్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ప్లాంట్ లో గల సర్వీస్ బిల్డింగ్ యందు టెర్రర్ ఎటాక్ జరిగితే, ప్రమాదాన్ని ఎలా నివారించాలో, దాడిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై ఈ మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ఉగ్రవాద సంస్థలు రద్దీగా ఉండే ప్రదేశాలతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన విద్యుత్ ప్రాజెక్టులు, భారీ పరిశ్రమలు వంటి కీలక మౌలిక వసతులను కూడా లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉంది. ఇలాంటి కీలక ప్రాజెక్టులపై ఉగ్రవాదులు లేదా అసాంఘిక శక్తులు దాడికి పాల్పడిన సందర్భంలో,అక్కడి భద్రతా సిబ్బంది సమర్థవంతంగా స్పందించకపోతే తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంటుంది. ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో భద్రతా సిబ్బంది ఎలా స్పందించాలి, దాడిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై ప్రాక్టికల్ అవగాహన కల్పించడమే మాక్ డ్రిల్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అనంతరం ఈడి సిహెచ్. చిరంజీవి మాట్లాడుతూ ప్లాంటులో అవసరమైన ప్రతి చోటా కార్మికులకు మాక్ డ్రిల్ ద్వారా ప్రమాదాల నివారణకు అవగాహన కల్పిస్తూ, వాటి నివారణ చర్యలను ప్రదర్శిస్తున్నామన్నారు. ప్లాంటులో ప్రతి కార్మికుడు రక్షణ పరికరాలు ధరిస్తూ, భద్రతా ప్రమాణాలు పాటించేలా చొరవ తీసుకుంటున్నామన్నారు. ప్లాంట్ భద్రతను పర్యవేక్షిస్తున్న సీఐఎస్ఎఫ్ సిబ్బంది, ప్రాజెక్ట్ నిర్వహణ సిబ్బంది మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ఇటువంటి మాక్ డ్రిల్స్ ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి,డీసీపీ ఎ.భాస్కర్, జైపూర్ ఏసీపీ ఆర్.వెంకటేశ్వర్లు, జిఎం (ఎస్టిపిపి) కే. సూర్యనారాయణ రాజు,ఎజిఎం (పిసిఎస్) వి.వి. సుధాకర్ రెడ్డి, జిఎం(రెస్క్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, ఆక్టోపస్ టీం, సిఐఎస్ఎఫ్ టీం, ఫైర్ డిపార్టుమెంటు టీం,హెల్త్ డిపార్టుమెంటు టీం, ఎస్టిపిపి ఫైర్ అండ్ సేఫ్టీ టీం పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత అవార్డుకు విజయభాస్కర్ రెడ్డి, చంద్రయ్య ఎంపిక

హైదరాబాద్, (వార్త సంధ్య) అక్టోబర్ 28.
జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అందజేయనున్న జాతీయ ఐక్యత అవార్డు-2026కు మడిగల విజయభాస్కర్ రెడ్డి, కర్రోళ్ల చంద్రయ్య ఎంపికయ్యారు. ఈ విషయాన్ని కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 31న ఉదయం 11 గంటలకు తెలంగాణ శాసనమండలి మినీ హాల్లో అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనమండలి వైస్ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బండ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మలక్‌పేటలోని ఆస్మాన్‌ఘడ్‌కు చెందిన ప్రముఖ సంఘసేవకుడు, అంతర్జాతీయ భారత మానవ హక్కుల కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగల విజయభాస్కర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సంఘసేవకుడు కర్రోళ్ల చంద్రయ్య సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు వివరించారు. వీరిద్దరూ గత 20 నుంచి 25 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ, శాంతి, మతసామరస్యం, నిరుపేదలకు వైద్య, విద్య సహాయం అందించడంతో పాటు వయోవృద్ధులు, మహిళలకు అండగా నిలుస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారి సేవలకు గుర్తింపుగా జాతీయ ఐక్యత అవార్డు-2026 ప్రదానం చేయనున్నట్లు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ పేర్కొన్నారు.

ముదిగుంట గ్రామాన్ని ప్రశంసించిన మంత్రి సీతక్క

జైపూర్, (వార్త సంధ్య) అక్టోబర్ 28.
మంచిర్యాల జిల్లా, జైపూర్ మండలంలోని ముదిగుంట గ్రామంలో అమలు చేస్తున్న జల సంరక్షణ కార్యక్రమాలను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీమతి దివ్యా దేవరాజన్ ఈరోజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ప్రశంసించారు. ఈ సందర్భంగా ముదిగుంట గ్రామ సర్పంచ్ ఆకుల రవి గ్రామంలో చేపడుతున్న జల సంరక్షణ చర్యలను కమిషనర్ కి వివరించారు. ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడంతో పాటు, పైకప్పులపై వర్షపు నీటి సేకరణ వ్యవస్థలు, బోర్‌వెల్ పునర్భరణ నిర్మాణాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే, కుంటలు, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టడం, కొత్త ఊటకుంటల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు కృషి జూచేస్తున్నట్లు వివరించారు. "బొట్టు బొట్టు ఒడిసిపట్టి ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలి" అనే లక్ష్యంతో గ్రామంలో జల సంరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు సర్పంచ్ కమిషనర్ కి తెలియజేశారు. అదేవిధంగా, 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముదిగుంట గ్రామం గురించి ప్రస్తావించిన విషయాన్ని, తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా'ఎట్ హోమ్' కార్యక్రమానికి ఆహ్వానం అందిన విషయాన్ని కూడా కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముదిగుంట గ్రామం జల సంరక్షణ కార్యక్రమాల ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల కమిషనర్ శ్రీమతి దివ్యా దేవరాజన్ హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామ సర్పంచ్ ఆకుల రవి ని అభినందించారు. అంతేకాకుండా, త్వరలో ముదిగుంట గ్రామాన్ని సందర్శిస్తానని తెలిపారు. ఈ యొక్క వీడియో కాన్ఫరెన్స్ లో ఏసీల్ఫ్ చంద్రయ్య,డిఆర్డిఓ కిషన్, సీఈఓ గణపతి,ఇంజనీరింగ్ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, వ్యవసాయ అధికారులు, జైపూర్ ఎంపీడీఓ శ్రీపతి బాపురావు,ముదిగుంట సెక్రెటరీ సురేష్ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం...

- ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి
-సీపీ అంబర్ కిషోర్ ఝా
-రక్తదానం చేసిన జైపూర్ ఎస్సై భూమేష్

జైపూర్, (వార్త సంధ్య) అక్టోబర్ 28.
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జైపూర్ పోలీస్ స్టేషన్ జైపూర్ పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రక్తదానం చేసిన ఎస్ఐ భూమేష్ , పోలీస్ అధికారులు, గ్రామ సర్పంచ్‌తో పాటు పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం సమాజానికి ఎంతో మేలు చేసే గొప్ప సేవా కార్యక్రమమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి రక్తదాతలు అందించిన రక్తం ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుని, అవసరమైన సందర్భాల్లోనే కాకుండా ఆరోగ్యపరంగా అర్హులైన వారు క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సీపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు, జైపూర్ సిఐ నవీన్ కుమార్, ఎస్సై భూమేష్, ప్రజా ప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జ న్మదిన వేడుకలు

/మెట్ పల్లి (వార్త సంధ్య) అక్టోబర్ 28.
జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పా ర్టీ ప్రధాన కార్యదర్శి మహ్మ ద్ ఖుతూబోద్దీన్ పాషా జ న్మదిన వేడుకలు చిన్ననాటి మిత్రులు ఘనంగా నిర్వ హించారు బుధవారం ప్ర త్యేక కేక్ ఏర్పాటు చేసి పా షా తో కట్ చేయించి మిఠా యిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అలీం, సాజి ద్ ముస్తాక్ రఫీఉల్లా, షేక్ హాజీ రిజ్వాన్ లతీఫ్ తది తరులు పాల్గొన్నారు.

క్రికెట్ లో రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన యువకుడు

మంథని, (వార్త సంధ్య) అక్టోబర్ 28.
క్రీడా రంగంలో కమాన్‌పూర్ యువకుడు ప్రతిభ చాటాడు. మండల కేంద్రానికి చెందిన నల్లగొండ అజయ్ చంద్ర కరీంనగర్ జిల్లా జూనియర్ కళాశాలల ఎస్‌జీఎఫ్ అండర్19 బాలుర క్రికెట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తన ఆటతీరుతో ఆకట్టుకుని తదుపరి దశ పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో అక్టోబర్ 31 నుంచి నవంబర్ 3 వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో అజయ్ చంద్ర పాల్గొననున్నారు. జిల్లా స్థాయిలో సత్తా చాటిన ఆయన రాష్ట్ర స్థాయిలోనూ రాణించి విజయాలు సాధించాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. అజయ్ చంద్ర రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై కోచ్ అబ్దుల్లా హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. రాబోయే పోటీల్లోనూ పట్టుదల, క్రమశిక్షణతో ఆడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అజయ్ చంద్ర సాధించిన ఈ విజయం స్థానిక యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు..

వైనాలను పరామర్శించిన ఏసిపి

రామగిరి,(వార్త సంధ్య) అక్టోబర్ 28.
కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, హనుమకొండ గవర్నమెంట్ వకీల్ వైనాల వినోద్ లను రామగుండం కార్పొరేషన్ ఎసిపి శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు. వైనాల రాజు తండ్రి సాంబయ్య ఇటీవలే మృతిచెందగా సాంబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు పలువురు అర్పించారు. పరామర్శించిన వారిలో కమిషనరేట్ ఏసిపి శ్రీనివాస్,ఐఎన్టియూసి నాయకులు ఉడత శంకర్,కిరణ్ రెడ్డి,మల్లారెడ్డి,సింగరేణి కాంట్రాక్ట్ నాయకులు మొలుమూరి శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి,అంబేద్కర్ సంఘ రాష్ట్ర కార్యదర్శి నాయకులు కుక్క చంద్రమౌళి, ప్రాణమేని లక్ష్మణ్, 8వ కాలనీ రజక సంఘం నాయకుడు శేఖర్ కుమార్, విశ్వతేజ ఫౌండర్ విజయ్ ఐకెపి సీఏలు ప్రేమలత, రాజేశ్వరి, స్వప్న, జ్యోతి మండల ఏఎన్ఎం సంఘాలు రామ లావణ్య, స్వప్న, చందనాపూర్ యూత్ కాంగ్రెస్ రామ్ కుమార్ రాకేష్ ఆర్ జి త్రీ సెక్యూరిటీ ఆఫీసర్ కోలా శ్రీనివాస్, ఎన్ టి పి సి అధికారి పోచమల్లు బసంత నగర్ నాయకులు సంతు బాబు ఎస్బిఐ బ్లాసింగ్ కంపెనీ డ్రైవర్లు రాజేందర్ రమేష్ కుమార్ కాంగ్రెస్ నగర్ నాయకులు సుధాకర్ రమేష్ కృష్ణ హోటల్ మొగిలి సదానందం అంగన్వాడీ టీచర్లు పద్మ రాధా రామగిరి జర్నలిస్టుల సంఘాలు పివి రావు, చిందం రమేష్, సహకార సంఘం డైరెక్టర్లు మూర్తి పాపిరెడ్డి సెక్రెటరీ తిమ్మరాజు సంతోష్ కుమార్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కేఎల్ యూనివర్సిటీలో స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్

హైదరాబాద్, (వార్త సంధ్య) అక్టోబర్ 28.
రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్-2026కు విజయవాడలోని కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఆతిథ్యమిస్తోందని కేఎల్ యూనివర్సిటీ చాన్సలర్ ఇంజినీర్ కోనేరు సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 27 నుంచి 29 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన 20 పాఠశాలల బృందాలు పాల్గొంటున్నాయని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్యల పరిష్కార నైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రతినిధులు గణేష్ రాయల(హెడ్--యూత్ ఎకోసిస్టమ్ అండ్ మార్కెటింగ్), ఇబాదుల్లా బేగ్(ఇంక్యుబేషన్ మేనేజర్), సుమతి(ఇంక్యుబేషన్ అసోసియేట్), కేఎల్ యూనివర్సిటీ సీఐఐఈ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ వి.రాజేష్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.సలీం అక్రమ్, ఏసీఐసీ సీఈఓ వి.రమాకాంత్, ఫ్యాబ్ ల్యాబ్ డైరెక్టర్ గౌరవ్ కపూర్ పాల్గొన్నారు.

ఏఐ పదాన్ని నిషేధిస్తా : ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



వాషింగ్టన్ :(వార్త సంధ్య) అక్టోబర్ 28.
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన ప్రకటన చేశారు. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'(ఏఐ) అనే పదాన్ని అధికారిక పత్రాల్లో నిషేధిస్తామని ప్రకటించారు. దానికి బదులుగా 'సూపర్ ఇంటెలిజెన్స్'(ఎస్ఐ) అనే పదాన్ని ఉపయోగించాలని సూచించారు.'ఆర్టిఫిషియల్' అనే పదం సాంకేతిక సామర్థ్యాలను సరిగ్గా ప్రతిబింబించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పేరును మార్చాలన్న ప్రతిపాదనను ట్రంప్ గత నెలలోనే తెరపైకి తెచ్చారు. అమెరికా ప్రభుత్వ విభాగాలు, సంస్థలు తమ అధికారిక కార్యకలాపాల్లో 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్', 'ఏఐ' పదాలకు బదులుగా 'సూపర్ ఇంటెలిజెన్స్', 'ఎస్ఐ' పదాలను ఉపయోగించాలని ఉత్తర్వులు జారీ చేశారు.

బట్టలు చించి, రక్తమొచ్చేలా గాయపర్చి లైంగిక దాడి చేశారు..

ట్రంప్‌పై మాజీ మిస్ స్విట్జర్లాండ్ సంచలన ఆరోపణలు

వాషింగ్టన్ (వార్త సంధ్య) అక్టోబర్ 28.
మధ్యంతర ఎన్నికల వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై మాజీ మిస్ స్విట్జర్లాండ్ తీవ్ర ఆరోపణలు చేశారు. తన బట్టలు చించి, రక్తమొచ్చేలా గాయపర్చి పాశవికంగా తనపై లైంగిక దాడి చేసినట్టు ఆమె పేర్కొన్నారు. విపక్ష డెమోక్రాటిక్ పార్టీ రూపొందించిన ఒక నివేదిక ప్రకారం నవంబర్ 1993లో తనను రిపబ్లికన్ నేత అసభ్యంగా తాకినట్టు ఆరోపణలు చేసిన మోడల్, మిస్ స్విట్జర్లాండ్ బీట్రిస్ క్యూల్, ఆ ఘటనలో ట్రంప్ తనపై లైంగికంగా దాడిచేశారని తాజాగా ఆరోపించారు.దోషిగా తేలిన లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌నకు ఉన్న సంబంధాలపై యూఎస్ హౌస్ డెమోక్రాట్లు జరిపిన దర్యాప్తు వివరాలను కూడా ఈ నివేదిక వెల్లడించింది. ఈ ఆరోపణలను వైట్ హౌస్ ఖండించింది.

మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు హర్దీప్ సింగ్ పురి

న్యూఢిల్లీ(వార్త సంధ్య) అక్టోబర్ 28.
కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి ని మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థిగా బీజేపీ నామినేట్ చేసింది. బీజేపీ నేత ఎల్ మురుగన్.. అక్టోబర్‌లో సీటు ఖాళీ చేయడంతో హర్దీప్ పురిని పోటీలోకి దించుతున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ క్యాబినెట్‌లో హర్దీప్ పురి సభ్యుడిగా ఉన్నారు. పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఎల్ మురుగన్ రాజ్యసభకు రాజీనామా చేశారు. దీంతో కేబినెట్‌లో మార్పులు జరిగే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపించాయి.

నైజీరియాలో నరమేధం.. 62 మంది మృతి!

అబుజ (వార్త సంధ్య) అక్టోబర్ 28.
నైజీరియాలో అమాయకులపై తూటాల వర్షం కురిసింది. తుపాకీలతో దుండగులు జరిపిన కాల్పుల్లో 62 మంది ప్రాణాలు కోల్పోయారు. బిన్నారీ కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకుని దుండగులు ఈ దారుణానికి పాల్పడినట్లు దేశ అత్యవసర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.శుక్రవారం తరాబా ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో మరో 52 మంది గాయపడినట్లు అసోసియేటెడ్ ప్రెస్(ఏపీ) నివేదించింది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. బందిపోటు ముఠాలకు చెందినవారు ఈ దాడులకు పాల్పడినట్లు సమాచారం.

ఒడిశావైపు అర్నబ్

-తమిళనాడులోనూ తీవ్ర ప్రభావం
-సురక్షిత ప్రాంతాలకు లక్ష మంది
-పలు విమానాలు, రైళ్లు రద్దు
-ఒడిశాలో కూలిన వంతెన
-పలు గ్రామాలకు రాకపోకలు బంద్

న్యూఢిల్లీ:(వార్త సంధ్య) అక్టోబర్ 28.
బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నబ్ తుపాను ఏపీ నుంచి ఒడిశావైపు మళ్లింది. తమిళనాడులోనూ పంజా విసిరింది. జనజీవనాన్ని స్తంభింపజేసింది. ఈదురు గాలులు, భారీ వర్షాలు కురిశాయి. ఒడిశాలో చెట్లు కూలి రహదారులు మూసుకుపోగా, కొన్ని ప్రాంతాల్లో వంతెన కూలడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. 234 మంది గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించగా, 73 మంది మహిళలకు సురక్షితంగా ప్రసవాలు జరిగాయి. మరోవైపు చెన్నై విమానాశ్రయంలో 12 విమానాలను రద్దు చేయగా, రైళ్ల రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఒడిశాలోని గజపతి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో పెద్దపెద్ద చెట్లు నేలకూలడంతో రహదారులపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నదులు, వాగుల్లో నీటిమట్టాలు పెరుగుతున్నాయి. ఆర్.ఉదయగిరి బ్లాక్‌లోని కైరడిప్ వాగులో నీటిమట్టం పెరగడంతో కానకటపుర్రుణాపాటి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలో సుమారు 30 ప్రాంతాల్లో చెట్లు కూలి రహదారులు మూసుకుపోయినట్లు అధికారులు గుర్తించారు. వీటిలో దాదాపు 25 ప్రాంతాల్లో అగ్నిమాపక సిబ్బంది చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. మిగిలిన ప్రాంతాల్లోనూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మోహన ప్రాంతంలోని గుండరీగుడా వంతెన కూలిపోవడంతో నదికి అవతలి వైపున ఉన్న నాలుగు గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

గర్భిణుల తరలింపు
ఇక రాయగడ జిల్లాలో తుపాను ముప్పును దృష్టిలో ఉంచుకుని యంత్రాంగం అప్రమత్తమైంది. రానున్న 15 రోజుల్లో ప్రసవ తేదీ ఉన్న 234 మంది గర్భిణులను సురక్షిత ప్రాంతాల్లోని మాతా గృహాలు, ఆస్పత్రులకు తరలించారు. ఒక్కరోజులోనే 73 మంది మహిళలకు ప్రసవాలు జరిగాయని, తల్లులు, శిశువులు క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. జిల్లాలోని ముట్టుకుణి గ్రామం నుంచి సుమారు 46 నుంచి 48 మందిని జయపంగ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆశ్రయ కేంద్రానికి తరలించారు. వరద ముప్పు పెరిగితే గుణుపూర్ ప్రాంతంలోని మరికొన్ని గ్రామాల ప్రజలను కూడా ఖాళీ చేయించేందుకు ఏర్పాట్లు చేశారు.

సురక్షిత ప్రాంతాలకు లక్ష మంది
తుపాను ప్రభావం దక్షిణ ఒడిశాలోని గజపతి, గంజాం, రాయగడ, కోరాపుట్, నబరంగ్‌పూర్, మల్కాన్‌గిరి జిల్లాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ ఆరు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్ష మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి సురేశ్ పూజారి వెల్లడించారు. గంజాం, గజపతి, రాయగడ, నబరంగ్‌పూర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

చెన్నైలో పలు రైళ్లు, విమానాలు రద్దు
ఇక తుపాను ప్రభావంతో చెన్నై విమానాశ్రయంలో 12 విమానాలను రద్దు చేశారు. విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి నగరాల నుంచి చెన్నైకి వచ్చే ఆరు విమానాలతో పాటు చెన్నై నుంచి ఆయా నగరాలకు వెళ్లాల్సిన మరో ఆరు విమానాలను నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తుపాను కారణంగా పలు రైళ్లను కూడా రద్దు చేయడంతో పాటు మరికొన్ని మార్గాల్లో మార్పులు చేశారు. భువనేశ్వర్-జగదల్పూర్ హీరాఖండ్ ఎక్స్‌ప్రెస్‌ను రాయగడ వరకు పరిమితం చేయడంతో పాటు తిరుగు ప్రయాణంలోనూ మార్పులు చేశారు. తుపాను ప్రభావంతో చెన్నైలోని ఎన్నూర్, పట్టణపాక్కం, బెసెంట్ నగర్ తీర ప్రాంతాల్లో సముద్ర అలలు ఎగసిపడ్డాయి. ఎన్నూర్ లో ఐదు అడుగులకు పైగా ఎత్తులో వచ్చిన అలలు తీర రక్షణ గోడలను దాటి రహదారులపైకి దూసుకొచ్చాయి.

రైళ్లలో ఛార్జింగ్ బంద్

-రాత్రి 11 నుంచి ఉదయం 5 గంటల వరకు నిషేధం

, నేషనల్ బ్యూరో: (వార్త సంధ్య) అక్టోబర్ 28.
రైళ్లలో ప్రయాణికుల భద్రత, అగ్నిప్రమాదాల నివారణ కోసం రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. రాత్రి 11 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు మొబైల్, ల్యాప్‌టాప్ ఛార్జింగ్ పాయింట్లను తప్పనిసరిగా బంద్ చేయాలని అన్ని రైల్వే జోన్లకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. 2014 నాటి ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని, ఇందులో ఎలాంటి మినహాయింపులూ ఇవ్వకూడదని బోర్డు స్పష్టం చేసింది. సౌత్ ఈస్టర్న్ రైల్వే (ఎస్ఈఆర్) పరిధిలోని ఒక రైలులో ఇటీవల ప్రయాణికుడి పవర్ బ్యాంక్ ఛార్జింగ్ పెట్టినప్పుడు అది పేలి పొగలు వచ్చాయి. ఆ సమయంలో విధుల్లో ఉన్న సిబ్బంది రాత్రి వేళల్లో ఛార్జింగ్ పాయింట్లను బంద్ చేయకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని రైల్వే బోర్డు గుర్తించింది. అందుకే 2014 జూన్ నాటి నిబంధనలను కఠినంగా అమలు చేయాలని అక్టోబర్ 26న విడుదల చేసిన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వుల అమలు కోసం సంబంధించిన సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వడంతో పాటు, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జోనల్ అధికారులకు ఆదేశాలు అందాయి. భద్రతా దృష్ట్యా ప్రయాణికులందరూ ఈ నిబంధనలకు సహకరించాలని రైల్వే శాఖ కోరింది.

వారణాసి ఎమ్మెల్సీ సీటు సమాజ్‌వాదీ పార్టీ వశం

లక్నో(వార్త సంధ్య) అక్టోబర్ 28.
ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ నాలుగు సీట్లను గెలుచుకున్నది. మీరట్, బరేలీ-మొరాదాబాద్ టీచర్ సీట్లతో పాటు లక్నో టీచర్ సీటును సొంతం చేసుకున్నది. అయితే సమాజ్‌వాదీ పార్టీ.. వారణాసి, ఆగ్రా టీచర్ నియోజకవర్గాల్లో విజయం సాధించింది. మీరట్-సహరాన్‌పూర్ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంలో బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్సీ దినేశ్ గోయల్ మరోసారి తన సీటును నిలబెట్టుకున్నారు. ఎస్పీ అభ్యర్థి ప్రమోద్ సింగ్ భాటియాపై 12,855 ఓట్ల తేడాతో నెగ్గాడు. మీరట్ టీచర్స్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి శ్రీచాంద్ శర్మ గెలిచారు. అక్కడ ఎస్పీ అభ్యర్థి నితిన్ తోమర్‌పై 13,241 ఓట్ల తేడాతో గెలిచారు.బరేలీ-మొరాదాబాద్ టీచర్స్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి హరి సింగ్ ధిల్లాన్ విజయం సాధించారు. లక్నో టీచర్స్ సీటులో బీజేపీ ఎమ్మెల్సీ ఉమేశ్ ద్వివేదీ గెలిచారు. కీలకమైన వారణాసి టీచర్స్ నియోజకవర్గంలో సమాజ్‌వాదీ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్సీ లాల్ బిహారీ యాదవ్ తన స్థానాన్ని నిలుపుకున్నారు. బీజేపీ అభ్యర్థి ప్రమోద్ మిశ్రాపై 4900 ఓట్ల తేడాతో గెలిచారు. ఆగ్రా టీచర్స్ నియోజకవర్గం నుంచి ఎస్పీ అభ్యర్థి ఆకాశ్ అగర్వాల్ విజేతగా నిలిచారు. బీజేపీ అభ్యర్థి హరి కిషోర్ తివారీని ఓడించారు. అక్టోబర్ 23న ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి.

నెతన్యాహు? ఐసెన్‌కోట్?

- నెతన్యాహు కూటమికి 54, ప్రతిపక్ష కూటమికి 49 స్థానాలు
- కింగ్ మేకర్లుగా అరబ్ పార్టీలు

నేషనల్ బ్యూరో: (వార్త సంధ్య) అక్టోబర్ 28.
ఇజ్రాయెల్ పార్లమెంట్ (నెసెట్) సాధారణ ఎన్నికల్లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. బుధవారం రాత్రి వరకు 93.2 శాతం బ్యాలెట్ బాక్సుల లెక్కింపు పూర్తయినప్పటికీ ఏ ఒక్క కూటమికీ స్పష్టమైన మెజారిటీ దక్కలేదు. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నాయకత్వంలోని మితవాద కూటమి 53-54 స్థానాల్లో ముందంజలో ఉండగా, మాజీ మిలటరీ చీఫ్ గాడీ ఐసెన్‌కోట్ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమి 48-49 స్థానాలతో వెనుకంజలో ఉంది. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లోని మొత్తం 120 స్థానాలలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి 61 స్థానాలు అవసరం. నవంబర్ 4న అధికారికంగా ఫలితాలను ప్రకటిస్తారు.

కింగ్ మేకర్‌గా అరబ్ పార్టీలు..
అరబ్ నేతృత్వంలోని పార్టీలు ఊహించని రీతిలో పుంజుకుని చారిత్రాత్మకంగా 19 స్థానాలను దక్కించుకునే దిశగా సాగుతున్నట్లు సెంట్రల్ ఎలక్షన్స్ కమిటీ వెల్లడించింది. దేశంలో 20 శాతం జనాభా ఉన్న అరబ్ వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూ జాయింట్ లిస్ట్ (12 స్థానాలు), రామ్ (7 స్థానాలు) పార్టీలు ఇప్పుడు కింగ్ మేకర్‌గా మారాయి. రిలిజియస్ జియోనిజం పార్టీ-నోవామ్, బాలాద్, యునైటెడ్ రైట్ వంటి చిన్న పార్టీలు చతికిలపడ్డాయి.

అరబ్ పార్టీలపై నెతన్యాహు అనాసక్తి
అరబ్ పార్టీలతో కూటమి ప్రతిపాదనను నెతన్యాహు తోసిపుచ్చారు. యాంటీ-జియోనిస్ట్ అరబ్ పార్టీల మద్దతుపై ఆధారపడే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోమని, బలమైన జాతీయవాద మితవాద ప్రభుత్వాన్ని మాత్రమే ఏర్పాటు చేస్తామని నెతన్యాహు స్పష్టం చేశారు. ఇజ్రాయెల్‌ను యూదు దేశంగా గుర్తించడం, హమాస్‌ను తీవ్రవాద సంస్థగా అంగీకరించడం వంటి షరతులకు అరబ్ పార్టీలు ఒప్పుకుంటే మద్దతు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని ప్రతిపక్ష నేత గాడీ ఐసెన్‌కోట్ సంకేతాలు ఇచ్చారు. దీనిపై జాయింట్ లిస్ట్ నేత యూసఫ్ జబ్బీన్ స్పందిస్తూ.. నెతన్యాహు ప్రభుత్వాన్ని దించేందుకు యూదు-అరబ్ భాగస్వామ్యం అవసరమని, తమతో చర్చలు జరపాల్సిందేనని పేర్కొన్నారు.

లండన్ లో చదువు మానేసి మరీ నాకోసం వచ్చాడు..

-అతడే నాకు అండగా ఉన్నాడు.. జాన్వీ కపూర్..

దేవర, పెద్ది చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు సైతం దగ్గరయ్యింది బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. అటు సినిమాలతోపాటు ఇటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. తన జీవితంలోని అత్యంత కష్టతరమైన దశలలో తన స్నేహితుడు శికర్ పహారియా తనకు అండగా ఉన్నాడని చెప్పుకొచ్చింది. 2018లో తన తల్లి శ్రీదేవి మరణించిన తర్వాత కాలాన్ని గుర్తుచేసుకుంటూ, తనకు తోడుగా ఉండేందుకు శిఖర్ లండన్‌లో తన చదువును వదిలేశాడని వెల్లడించింది. 2018 ఫిబ్రవరిలో దుబాయ్‌లో బాత్‌టబ్‌లో ప్రమాదవశాత్తు శ్రీదేవి మరణించిన సంగతి తెలిసిందే. ఆమె ఆకస్మిక మరణం చిత్ర పరిశ్రమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇప్పటికీ శ్రీదేవి మరణం ఇండస్ట్రీకి తీరని లోటుగా మిగిలిపోయింది.ఇదిలా ఉంటే.. తాజాగా కాఫీ విత్ కరణ్ షోలో పాల్గొన్న జాన్వీ కపూర్ తన పర్సనల్ లైఫ్ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషళ్ మీడియాలో వైరలవుతున్నాయి. ఆ కష్ట సమయంలో శిఖర్ తనకు ఎలా అండగా ఉన్నాడో గుర్తు చేసుకున్నారు. కానీ అప్పటికీ ఇంతా తాము ఎలాంటి రిలేషన్ షిప్ లో లేమని తెలిపింది. జాన్వీ మాట్లాడుతూ.. “అతను లండన్‌లో చదువుకుంటున్నాడు. అమ్మ చనిపోయారని తెలియగానే అతడు అర సెమిస్టర్ సెలవు తీసుకుని వచ్చాడు. నిజానికి అతడు తన తండ్రితో పట్టణంలో ఉంటున్నాడని అనుకున్నాడు. కానీ అతడు ముంబైలోని జుహులోని తన స్నేహితుడు ఇంటికి షిఫ్ట్ అయ్యి దాదాపు నెల రోజులు ఉన్నాడు. ఈ విషయం నాకు చాలా రోజుల తర్వాత తెలిసింది” అంటూ చెప్పుకొచ్చాడు.కొన్నాళ్లుగా జాన్వీ, శిఖర్ పహారియా ప్రేమలో ఉన్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటివరకు ఈ విషయాన్ని వీరిద్దరూ అధికారికంగా ప్రకటించలేదు. అలాగే తమ గురించి వస్తున్న రూమర్స్ ను ఖండించలేదు. ఇటీవల రాజ్ షమానీ పాడ్ కాస్ట్ లో మాట్లాడుతూ.. “ప్రేమ అనేది ఎంతో సురక్షితమైన భావ. నాలో ఉన్న నిస్సాయతను దూరం చేసింది శిఖర్ ప్రేమే. అతడి దగ్గర నేను ఓ చిన్న పిల్లలా ప్రవర్తించగలను. నన్ను ఎవరు జడ్జ్ చేయరనే స్వేచ్ఛ నాకు అక్కడే ఉంటుంది” అని చెప్పుకొచ్చింది.

కుందనపు బొమ్మలా రుక్మిణి వసంత్..

‘హరివరాసనం’ ఫస్ట్ లుక్ విడుదల!

-శబరిమల నేపథ్యంలో డివోషనల్ థ్రిల్లర్..

మలయాళ నటుడు సాయిజు కురుప్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘హరివరాసనం’ నుంచి మేకర్స్ తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది జనవరి 15న మకర సంక్రాంతి సందర్భంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలలో వేలాది మంది భక్తుల నడుమ హీరో సాయిజు కురుప్, చిన్నారి బేబీ ఈవాతో కలిసి స్వామి సన్నిధిలో ప్రార్థన చేస్తున్నట్లుగా ఈ పోస్టర్ ఉంది.కేవలం భక్తి మార్గానికి మాత్రమే పరిమితం కాకుండా, ఒక తండ్రి -- కూతుళ్ల భావోద్వేగ ప్రయాణం నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని మేకర్స్ తెలిపారు. ప్రముఖ దర్శకుడు రాజేష్ నాయర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సాయిజు కురుప్‌తో పాటు కోలీవుడ్ ప్రముఖ నటుడు యోగి బాబు, సితార విజయన్, సంపత్ రాజ్, జాయ్ మాథ్యూ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

‘రామాయణ’ చూసి ఆశ్చర్యపోయా..

-‘లార్డ్ ఆఫ్ ది రింగ్స్’తో పోల్చిన హాలీవుడ్ విమర్శకుడు!

భారతీయ ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతున్న భారీ చిత్రం ‘రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్’పై అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తి పెరుగుతోంది. ఈ సినిమా ప్రపంచ ప్రీమియర్ లాస్ ఏంజెలెస్‌లో బుధవారం ఉదయం భారత కాలమానం ప్రకారం జరిగింది. చిత్ర బృందంతో పాటు పలువురు అంతర్జాతీయ సినీ విమర్శకులు ఈ ప్రత్యేక ప్రదర్శనకు హాజరయ్యారు. సినిమా ఇంగ్లిష్ వెర్షన్‌ను వీక్షించిన ఓ విమర్శకుడు చేసిన పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2001లో విడుదలైన ‘ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్’ సినిమా చూసినప్పుడు కలిగిన అద్భుతమైన అనుభూతి, ఇప్పుడు ‘రామాయణ’ చిత్రాన్ని చూసినప్పుడు మరోసారి కలిగిందని ఆ అంతర్జాతీయ విమర్శకుడు పేర్కొన్నారు. ఈ కామెంట్స్ సినిమా తనపై ఎంతటి ప్రభావం చూపిందో తెలియజేస్తోంది. ముఖ్యంగా భగవాన్ శ్రీరాముడి పాత్రను తెరపై ఆవిష్కరించిన తీరును ఆయన ప్రశంసించారు. అయితే, ప్రస్తుతం సినిమా పూర్తి సమీక్షలను ప్రచురించడంపై ఆంక్షలు ఉండటంతో కథ, నటీనటుల ప్రదర్శన, సాంకేతిక అంశాలపై ఆయన పెద్దగా స్పందించలేదు. రివ్యూలపై ఆంక్షలు తొలగిన తర్వాతే తన పూర్తి అభిప్రాయాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. ‘రామాయణ’ తొలి భాగం ముగింపు ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేసేలా ఉంటుందని కూడా ఆ విమర్శకుడి స్పందన ద్వారా తెలుస్తోంది. సినిమా చివర్లో తెర నల్లగా మారినప్పుడు తాను ఆశ్చర్యంతో గట్టిగా అరిచానని ఆయన పేర్కొన్నారు. ఈ ముగింపు రెండో భాగంపై ఆసక్తిని మరింత పెంచేలా ఉంటుందని అంచనా వేస్తున్నారు. తన పూర్తి సమీక్షను ఆదివారం ప్రచురిస్తానని, అప్పటికి సమీక్షలపై ఉన్న ఆంక్షలు తొలగుతాయని ఆయన తెలిపారు. దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న రామాయణ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీత పాత్రలో, యశ్ రావణుడి పాత్రలో నటిస్తున్నట్లు ప్రచారంలో ఉంది. సన్నీ డియోల్, రవి దూబే, అరుణ్ గోవిల్, లారా దత్తా, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, వివేక్ ఒబెరాయ్, అనుపమ్ ఖేర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. నమిత్ మల్హోత్రా నిర్మాణ బాధ్యతలు చేపట్టగా, యశ్ కూడా నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు.

ఏఐ నన్ను భయపెడుతోంది..

-సోషల్ మీడియాపై కృతి సనన్ ఆందోళన!

సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రముఖ బాలీవుడ్ నటి కృతి సనన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఒక మీడియా సమ్మిట్‌లో ఆమె మాట్లాడుతూ, టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, దాన్ని నియంత్రించే చట్టాలు మాత్రం ఆ స్థాయిలో లేవని అన్నారు. అసలు ఫోటో ఏది, ఏఐ సృష్టించిన ఫోటో ఏది అని గుర్తించడం చాలా కష్టంగా మారిందని ఆమె తెలిపారు.సోషల్ మీడియా వేదికలపై ఏఐ ద్వారా వచ్చే తప్పుడు చిత్రాలను తొలగించడం చాలా సవాలుగా మారిందని కృతి సనన్ చెప్పారు. ఉదాహరణకు ఇన్ స్టాగ్రామ్ లో తన పోలికలతో ఎవరో ఒకరు ఏఐ ఇమేజ్ పోస్ట్ చేస్తే, దాన్ని రిపోర్ట్ చేయడానికి ప్రత్యేకంగా ‘ఇది నా ఏఐ-జనరేటెడ్ ఇమేజ్, కాబట్టి దీన్ని తొలగించాలి’ అనే ఆప్షన్ కూడా ప్రస్తుతం అందుబాటులో లేదని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. టెక్నాలజీ ఎంత వేగంగా మారుతున్నా, దానికి తగినట్లుగా సోషల్ మీడియా నిబంధనలు ఇంకా మారలేదని ఆమె అభిప్రాయపడ్డారు. ఏఐ టెక్నాలజీ తనను తీవ్రంగా భయపెడుతోందని కృతి సనన్ అన్నారు. ఇది కేవలం ఒక టూల్ మాత్రమేనని, కానీ టూల్ ఎంత పదునుగా ఉంటే అది అంత ప్రమాదకరమని హెచ్చరించారు. కొత్త ఆవిష్కరణలకు తాను పూర్తిగా అనుకూలమే అయినప్పటికీ, వ్యక్తిగత హక్కుల విషయంలో ఏఐ తెచ్చిపెడుతున్న మార్పులు చాలా భయానకంగా ఉన్నాయని, తక్షణమే కఠినమైన చట్టాలు రావాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు.

సెన్సార్ పూర్తి చేసుకున్న సూర్య ‘సీన్’..

-నవంబర్ 6న గ్రాండ్ రిలీజ్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా క్రైమ్ కామెడీ థ్రిల్లర్ చిత్రం ‘సీన్’. ‘ఆవేశం’ వంటి బ్లాక్‌బస్టర్ సినిమా దర్శకుడు జితు మాధవన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ చిత్రానికి సంబంధించి సెన్సార్ కార్యక్రమాలు పూర్తి కాగా, సెన్సార్ బోర్డు దీనికి ‘యూ/ఏ’ (ఖ/ూ) సర్టిఫికేట్ జారీ చేసింది. దీంతో సినిమా విడుదలకు సర్వం సిద్ధమైంది. దీపావళి కానుకగా నవంబర్ 6న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో సూర్య పోలీస్ అధికారి ‘ఇన్‌బరాజ్’ పాత్రలో కనిపించనున్నారు. సూర్య సరసన నజ్రియా నజీమ్ నటిస్తుండగా, మలయాళ యువ నటుడు నస్లెన్ మరో కీలక పాత్ర పోషిస్తున్నారు. సుశిన్ శ్యామ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకులలోనూ, అభిమానులలోనూ విపరీతమైన క్రేజ్ ఉంది. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ మాస్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సెన్సేషన్ సృష్టిస్తుందో వేచి చూడాలి.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.